Visakha
Samacharam
MINI
FUNCTION HALL
100 Seating
Call : 93939 49345

VISAKHA SAMACHARAM TELUGU DAILY: VISAKHAPATNAM

Postal Registration No. VSP / 96/ 2024 - 26.
visit: www.visakhasamacharam.com

# విశాఖ సమాచారం

హారిక, హాసిని
కేటరింగ్ & కుకింగ్
బ్రాహ్మణ భోజనాలు
అతి తక్కువ ధరలకే లభించును
All Function Catering (Veg) Order Taken
ప్రొప్రైయిటర్ : సంతోష్ కుమార్
Ph : 8985488221
9014911305
పెదగదిలి, సింహగిరి కోలని, విశాఖపట్నం

RNI No.52722/90 సంపుటి : 34 సంచిక : 208 విశాఖపట్నం, 31 మే 2024 శుక్రవారం E-mail : vspnews@gmail.com, పేజీలు : 8 వెల : రూ.2.00

## కౌంటింగ్ కేంద్రాల్లో అలజడి సృష్టిస్తే వెంటనే అరెస్ట్ చేస్తాం



జూన్ 4వ తేదీన ఓట్ల లెక్కింపును దృష్టిలో ఉంచుకుని, ఏపీ ఎన్నికల అధికారి (సీఈవో) ముఖేశ్ కుమార్ మీనా రాష్ట్రవ్యాప్తంగా ఈవీఎంలు భద్రపరిచిన స్ట్రాంగ్ రూమ్‌లను, కౌంటింగ్ కేంద్రాల ఏర్పాట్లను పరిశీలిస్తున్నారు. నేడు మచిలీపట్నంలో కృష్ణా యూనివర్సిటీ వద్ద కౌంటింగ్ కేంద్రాన్ని పరిశీలించిన అనంతరం ఆయన మీడియాతో మాట్లాడారు. కౌంటింగ్ కేంద్రాల్లో అలజడి సృష్టిస్తే వెంటనే అరెస్ట్ చేసి జైలుకు పంపుతామని హెచ్చరించారు.

కౌంటింగ్ కేంద్రాల వద్ద 144 సెక్షన్ అమల్లో ఉంటుందని, సీఆర్పీఎఫ్ బలగాలతో భద్రత ఏర్పాటు చేశామని వివరించారు. అన్ని రాజకీయ పార్టీల అభ్యర్థులు, ఆయా అభ్యర్థుల కౌంటింగ్ ఏజెంట్లు ఈ అంశాలను గమనించాలని అన్నారు. ఫలితాల వెల్లడి తర్వాత విజయోత్సవ ర్యాలీలు చేయకూడదని స్పష్టం చేశారు.

ఇక, పోస్టల్ బ్యాలెట్ అంశంలో సీల్ పై ఫిర్యాదు వచ్చిందని, ఆ ఫిర్యాదు నేపథ్యంలో

(మిగతా 2లో)

## రామ జన్మస్థలం కోసం తొలి యుద్ధం చేసింది వారే

పంజాబ్‌లోని హెూషియార్‌పూర్‌లో లోక్‌సభ ఎన్నికలు-2024 కోసం ప్రధాని నరేంద్ర మోదీ తన చివరి ర్యాలీని నిర్వహించారు. సిక్కులపై కీలక ప్రకటన చేసిన మోదీ, అయోధ్యలో రామ జన్మస్థలం కోసం సిక్కులు మొదటి యుద్ధం చేశారన్నారు. మోదీ ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయాలని దేశ ప్రజలు నిర్ణయించుకున్నారని ప్రధాని మోదీ చెప్పారు. వచ్చే ఎన్నికల్లో ఘన విజయం సాధించి మోదీ ప్రభుత్వం హ్యాట్రిక్ కొట్టబోతోందని స్పష్టం చేశారు.

లోక్‌సభ ఎన్నికలు-2024కి సంబంధించి ఏడోవ, చివరి దశ ఓటింగ్ జూన్ 1న జరుగుతుంది. ఈ రోజుతో అంటే గురువారం ఎన్నికల ప్రచారం నిలిచిపోనుంది. పంజాబ్‌లోని హెూషియార్‌పూర్‌లో చివరి దశలో ఓటింగ్ జరగనుంది. ఈ నేపథ్యంలోనే ప్రధాని నరేంద్ర



మోదీ తన చివరి ర్యాలీని ఇక్కడే నిర్వహించారు. ప్రజలను ఉద్దేశించి ఆయన మాట్లాడుతూ పంజాబ్ మన భారతదేశానికి గుర్తింపు అని, ఇది మన గురువుల పుణ్యభూమి అని అన్నారు. అంతేకాదు అయోధ్యలో రామ జన్మభూమి కోసం తొలి యుద్ధం చేసింది సిక్కులే అని అన్నారు.

నేడు దేశంలో ఆకాంక్షలు కొత్తవి, అంచనాలు కొత్తవి, విశ్వాసం కొత్తవి అని ప్రధాని అన్నారు. దశాబ్దాల తరవాత అలాంటి సమయం రాగానే సంపూర్ణ మెజారిటీతో కేంద్ర ప్రభుత్వం హ్యాట్రిక్ కొట్టబోతోందన్నారు. ప్రతి భారతీయుడి 'అభివృద్ధి చెందిన భారతదేశం' అనే కల త్వరలోనే నెరబోతుందన్నారు అందుకే ప్రతి దేశస్థుడు మనల్ని ఆశీర్వదిస్తున్నారన్నారని గుర్తు చేశారు. మోదీ ప్రభుత్వాన్ని మరోసారి ఏర్పాటు చేయాలని దేశప్రజలు ఇప్పటికే నిర్ణయించుకున్నారని ఆయన అన్నారు. మోదీ ప్రభుత్వం హ్యాట్రిక్ కొట్టబోతోంది. 21వ శతాబ్ది భారతదేశానికి బలమైన ప్రభుత్వం అవసరమని ప్రధాని అన్నారు. శత్రువును ఓడించగల బలమైన ప్రభుత్వం ఏర్పాటు కావల్సిన అవసరముందన్నారు.

ఎన్డీయే ప్రభుత్వం ఇప్పటికే రోడ్‌మ్యాప్‌ను సిద్ధం చేసిందని ప్రధాని మోదీ తెలిపారు. వచ్చే ఐదేళ్లలో ఎలాంటి కీలక

(మిగతా 2లో)

## కేరళను తాకిన నైరుతి రుతుపవనాలు



ఢిల్లీ: దేశ ప్రజలకు వాతావరణ శాఖ చల్లని కబురు వినిపించింది. దేశ వ్యవసాయ ఆధారిత ఆర్థిక వ్యవస్థకు జీవనాడి అయిన నైరుతి రుతుపవనాలు దేశ ప్రధాన భూభాగంలోకి ప్రవేశించినట్లు తెలిపింది. ఇవి గురువారం ఉదయం కేరళను తాకాయని ఐఎండీ అధికారికంగా వెల్లడించింది. లక్షద్వీప్, కేరళలోని కొన్ని ప్రాంతాలకు రుతుపవనాలు విస్తరించేందుకు పరిస్థితులు అనుకూలంగా ఉన్నాయని ఇప్పటికే వాతావరణ శాఖ అంచనా వేసింది. రాబోయే మూడు లేదా నాలుగు రోజుల్లో రుతుపవనాలు ఆంధ్రప్రదేశ్లోకి ప్రవేశించే అవకాశం ఉందని తెలిపింది. గత కొన్ని రోజులుగా పలు రాష్ట్రాల్లో రికార్డు స్థాయిలో ఉష్ణోగ్రతలు నమోదవుతున్న వేళ ఈ కబురు ప్రజలకు ఊరట కల్పించినట్లయ్యింది.

మన దేశంలో 52% నికర సాగు భూమికి ఇప్పటికీ వర్షపాతమే ప్రధాన ఆధారం. దేశ

(మిగతా 2లో)

## ఏపీ ఈసెట్ ఫలితాల విడుదల



ఏపీ ఈసెట్ ఫలితాలు విడుదల అయ్యాయి. గురువారం ఉదయం అనంతపురం జవహర్‌లాల్ నెహ్రూ సాంకేతిక విశ్వవిద్యాలయం (జేఎన్‌టీయూ) లో ఉన్నత విద్యామండలి ఛైర్మన్ కే. హేమచంద్రారెడ్డి, ఈసెట్ ఛైర్మన్ శ్రీనివాసరావు ఫలితాలను విడుదల చేశారు. ఈసెట్ ఫలితాల్లో 90.41 శాతం మంది ఉత్తీర్ణులైనట్లు అధికారులు తెలిపారు. అభ్యర్థులు cets.apsche.ap.gov.in వెబ్‌సైట్‌లో రిజిస్ట్రేషన్ నంబర్, హాల్ టికెట్ నంబర్, పుట్టిన తేదీని నమోదు చేయడం ద్వారా ఫలితాలను పొందవచ్చని అధికారులు వెల్లడించారు.

ఇక ఈ ప్రవేశ పరీక్షను మే 8న రాష్ట్రవ్యాప్తంగా 14 పరీక్షా కేంద్రాలలో నిర్వహించిన విషయం

(మిగతా 2లో)

## దేశం కోసం 100 సార్లైనా జైలుకు వెళ్తా-గర్వంగా ఉందన్న కేజ్రీవాల్

**జలంధర్:** దేశం కోసం 100 సార్లైనా జైలుకి వెళ్లడానికి సిద్ధమేనని ఢిల్లీ సీఎం అరవింద్ కేజ్రీవాల్ స్పష్టం చేశారు. ఢిల్లీ లిక్కర్ స్కాం కేసులో మధ్యంతర బెయిల్ గడువు ముగుస్తుండటంతో జూన్ 2న ఆయన పోలీసులకు తిరిగి లొంగిపోవాల్సి ఉంది.

ఈ క్రమంలో పంజాబ్‌లో ఎన్నికల ప్రచారం నిర్వహిస్తున్న ఆయన మాట్లాడుతూ దేశాన్ని రక్షించడానికి జైల్లో ఉండటానికి సిద్ధమేనని వ్యాఖ్యానించారు.

"నేను స్వాతంత్ర సమరయోధుడు భగత్ సింగ్ అనుచరుడిని. దేశం కోసం ఎన్ని సార్లైనా జైలుకి వెళ్తా. లోక్ సభ ఎన్నికల్లో బీజేపీ 200 సీట్ల కంటే తక్కువ గెలుచుకుంటుంది. ఇండియా కూటమి 300 సీట్లకు పైగా గెలుచుకుంటుంది. నేను అవినీతికి పాల్పడ్డానని బీజేపీ ఆరోపిస్తోంది. కానీ సాక్ష్యాలు చూపించలేకపోతోంది. నేను అవినీతి చేస్తే ప్రపంచంలో ఇక ఎవరూ



నిజాయతీపరులు మిగలరు. లిక్కర్ స్కాంలో రూ.100 కోట్లు దోచుకున్నారని అంటున్నారు. 500 చోట్ల దాడులు చేస్తే ఒక్క రూపాయి కూడా దొరకలేదు. అంటే వంద కోట్లు గాలిలో మాయ ఓమైపోయాయా. తమ వద్ద సాక్ష్యాలు లేవని, రికవరీ చేయలేదని, కేజ్రీవాల్ అనుభవజ్ఞుడైన దొంగ అని ప్రధాని మోదీ అన్నారు. సాక్ష్యాలు లేవని ప్రధాని అంగీకరించారంటేనే లిక్కర్ స్కాం అనేది ఫేక్ అని అర్థం చేసుకోవచ్చు.

నేను చేస్తున్న పనిని మోదీ చేయలేదు. అందుకే నన్ను అరెస్ట్ చేశారు. పంజాబ్, ఢిల్లీవాసులకు విద్యుత్తును ఉచితంగా అందించాం. మంచి ఆసుపత్రులు, మొహల్లా క్లినిక్ వంటి ఎన్నో సంక్షేమ కార్యక్రమాలు ప్రజల కోసం తీసుకొచ్చాం. మోదీ ఇవ్వని చేయలేదు. అందుకే నన్ను జైలులో పెట్టారు. ఆమ్ ఆద్మీ పార్టీ గొంతు అణచివేయాలని ప్రయత్నిస్తున్నారు. ప్రపంచంలోని ఏ శక్తి కూడా మమ్మల్ని ఆపలేదు. నేను జూన్ 2న తిరిగి జైలుకు వెళ్లడానికి సిద్ధంగా ఉన్నాను.దేశాన్ని రక్షించుకోవడానికి జైలుకు వెళ్తున్నందుకు గర్వపడుతున్నాను. పంజాబ్‌లోని ఆప్ ప్రభుత్వాన్ని కూల్చేస్తామని కేంద్ర హెూం మంత్రి అమిత్ షా అన్నారు. ప్రజా ప్రభుత్వాన్ని కూలదోయాలని ప్రయత్నించిన వారికి ప్రజలే బుద్ధి చెబుతారు. ఇలాంటి గుండాగిరిని ఇంతకు ముందు చూడలేదు. దీనికి వ్యతిరేకంగా మేం

(మిగతా 2లో)

## ఏపీలో ప్రభుత్వం ఏర్పాటుపై మరోసారి స్పందించిన సీఎం



ఏపీలో అధికారంపై సీఎం వైఎస్ జగన్ మరోసారి స్పందించారు. తన ఎక్స్ వేదికగా మరోసారి ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయబోతున్నట్లు స్పష్టం చేశారు. ప్రజల ప్రభుత్వం అధికారంలోకి వచ్చి సరిగ్గా నేటితో సరిగ్గా ఐదేళు అని గత అనుభవాలను గుర్తు చేశారు. ప్రస్తుతం కుటుంబ సభ్యులతో కలిసి ఫారిన్ వెకేషన్ లో ఉన్న సీఎం జగన్ జూన్ 1న ఇండియాకు తిరిగిరానున్నారు. అయితే గతంలో తన ఫారిన్ టూర్ కు వెళ్లే ఒక రోజు ముందు ఏపీలో ప్రభుత్వం ఏర్పాటుపై సంచలన వ్యాఖ్యలు చేశారు. ఐప్యాక్ టీంకు అభినందనలు తెలిపేందుకు వెళ్లిన సీఎం జగన్ తాము ఈసారి 23 పార్లమెంట్ స్థానాలు గెలవబోతున్నామన్నారు. ఈసారి ఏపీ ఫలితాలు చూసి దేశం నివ్వెరపోతుంది అని ధీమా వ్యక్తం చేశారు. ఈ మాటలతో వైఎస్ఆర్సీపీ కార్యకర్తల్లో ఎనలేని జోష్ కనిపించింది. ఇక పార్టీ శ్రేణులు కూడా అంతే ఉత్సాహంతో ఉన్నారు. జూన్ 4న ఫలితాలు విడుదల అయితే.. జూన్ 9న విశాఖ వేదికగా ఉదయం 9.38 నిమిషాలకు ప్రమాణ స్వీకార మహెూత్సవం అటూ వైఎస్ఆర్సీపీ అధికారిక వెబ్ సైట్లో సందేశాన్నిపోస్ట్ చేశారు. దీంతో పార్టీ నాయకుల్లో సైతం గెలుపుపై ధీమా కనిపిస్తోంది. మరోసారి వైఎస్ఆర్సీపీ ప్రభుత్వం ఏర్పాటు కానుందని ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు.

ఇదిలా ఉంటే తాజాగా తన ట్విట్టర్ వేదికగా స్పందించిన సీఎం జగన్ పలు కీలక వ్యాఖ్యలు చేశారు. దేవుడి దయ, ప్రజలిచ్చిన చారిత్రాత్మక తీర్పుతో సరిగ్గా ఐదేళ్ల క్రితం ఇదే రోజున వైఎస్ఆర్సీపీ అధికారంలోకి వచ్చిందన్నారు. కులం, మతం, ప్రాంతం, రాజకీయాలు చూడకుండా ప్రతి కుటుంబానికీ మంచి చేసిందని తెలిపారు. ప్రజలందరి దీవెనలతో మళ్లీ ఏర్పాటుకానున్న ఈ ప్రభుత్వం ఇదే మంచిని కొనసాగిస్తూ రాష్ట్ర సమగ్రాభివృద్ధి దిశగా మరిన్ని అడుగులు ముందుకు వేస్తుందని స్పష్టం చేశారు. దీంతో వైఎస్ జగన్ రెండో సారి అధికారంలో వస్తారన్న ధీమా చాలా మందిలో కనిపిస్తోంది. ఇప్పటికే విశాఖపట్నంలో అన్ని హెూటళ్లు, రూములు, బస్సు, ట్రైన్, ఫ్లైట్ టికెట్స్ సైతం బుక్ అయిపోయాయి. కేవలం 7,8,9 తేదీలల్లో మాత్రమే బుకింగ్ ఫుల్ అయినట్లు తెలుస్తోంది. అయితే ఇవన్నీ ఎలా ఉన్నా జూన్ 4న ఫలితాలు వెల్లడికానున్నాయి. అప్పుడే అధికారికంగా ఒక స్పష్టత వచ్చే అవకాశం ఉంది అంటున్నారు రాజకీయ విశ్లేషకులు.

దేవుడి దయ, ప్రజలిచ్చిన

(మిగతా 2లో)

## ఏబీ వెంకటేశ్వరరావుకు హైకోర్టులో ఊరట



**అమరావతి:** సీనియర్ ఐపీఎస్ అధికారి ఏబీ వెంకటేశ్వరరావు (ఏబీవీ)కు హైకోర్టులో ఊరట లభించింది. కేంద్ర పరిపాలన ట్రైబ్యునల్ (క్యాట్) ఉత్తర్వులను సస్పెండ్ చేసేందుకు ఉన్నత న్యాయస్థానం నిరాకరించింది. ఏబీవీ సస్పెన్షన్‌ను ఎత్తివేస్తూ ఇటీవల క్యాట్ ఉత్తర్వులు ఇచ్చింది. ఆ ఉత్తర్వులను నిలుపుదల చేయాలంటూ రాష్ట్ర ప్రభుత్వం హైకోర్టులో పిటిషన్ దాఖలు చేసింది. దీనిపై విచారణ చేపట్టిన ఉన్నత న్యాయస్థానం క్యాట్ ఉత్తర్వులను సస్పెండ్ చేసేందుకు నిరాకరిస్తూ ప్రభుత్వ అప్పీల్‌ను కొట్టివేసింది.

రక్షణ పరికరాల కొనుగోలు వ్యవహారంలో అక్రమాలు జరిగాయన్న ఆరోపణలతో వైకాపా ప్రభుత్వం ఏబీ వెంకటేశ్వరరావును సస్పెండ్ చేసింది. ఆ తర్వాత ఆయన క్యాట్‌ను ఆశ్రయించిగా సస్పెన్షన్‌ను సమర్థించింది. అనంతరం ఆయన హైకోర్టుకు వెళ్లగా ఉన్నత న్యాయస్థానం సస్పెన్షన్‌ను కొట్టివేసింది. హైకోర్టు తీర్పును సవాల్ చేస్తూ రాష్ట్ర ప్రభుత్వం సుప్రీంకోర్టుకు వెళ్లింది. సర్వీసులో ఉన్న అధికారిని రెండేళ్ల కంటే ఎక్కువ కాలం సస్పెన్షన్‌లో ఉంచొద్దని ఆదేశిస్తూ ఏబీ వెంకటేశ్వరరావుపై ఉన్న సస్పెన్షన్‌ను రద్దు చేసింది. సర్వోన్నత న్యాయస్థానం ఆదేశాలకనుగుణంగా ఆయనకు రాష్ట్ర ప్రభుత్వం పోస్టింగ్ ఇచ్చింది. ఆ తర్వాత కొద్ది రోజులకే గతంలో ఏకారణంతో సస్పెండ్ చేశారో తిరిగి అదే కారణంతో మరోసారి ప్రభుత్వం సస్పెండ్ చేసింది.

ఒకే కారణంతో ప్రభుత్వం తనను రెండుసార్లు సస్పెండ్ చేయడాన్ని సవాల్ చేస్తూ ఏబీ వెంకటేశ్వరరావు క్యాట్‌ను ఆశ్రయించారు. సుదీర్ఘ

(మిగతా 2లో)

## ఏపీలో పోస్టల్ బ్యాలెట్లపై ఈసీ కీలక నిర్ణయం




ఆంధ్రప్రదేశ్‌లో పోస్టల్ బ్యాలెట్ల లెక్కింపు అంశంపై ఈసీ తీసుకున్న నిర్ణయం వివాదాస్పదంగా మారుతోంది. పోస్టల్ బ్యాలెట్‌పై రిటర్నింగ్ అధికారి సీల్ లేకున్నా సంతకం ఉంటే ఓటు చెల్లుబాటు అవుతుందన్న రూల్‌ని వైసీపీ తప్పుబడుతోంది. ఈ నిర్ణయాన్ని పునః సమీక్షించాలని ఇప్పటికే ఎన్నికల కమిషన్‌ను కోరింది. దేశం మొత్తం ఒక నిబంధన ఉంటే ఏపీలో ప్రత్యేక రూల్ ఎందుకు తెచ్చారంటూ ప్రశ్నిస్తోంది.. ఈసీ తన నిర్ణయాన్ని వెనక్కి తీసుకోకపోతే న్యాయస్థానాన్ని ఆశ్రయిస్తామంటూ పేర్కొంటోంది. కాగా ఓటమి భయంతోనే వైసీపీ అనవసర ఆరోపణలు చేస్తుందంటూ టీడీపీ ఆరోపిస్తోంది. రాజకీయంగా పోస్టల్ బ్యాలెట్ అంశం మరింత ముదరడంతో రాష్ట్ర ఎన్నికల అధికారి అభ్యర్థన మేరకు కేంద్ర ఎన్నికల సంఘం స్పందించింది. గురువారం పోస్టల్ బ్యాలెట్ చెల్లుబాటుపై కేంద్ర ఎన్నికల సంఘం స్పష్టతనిచ్చింది.

వైసీపీ అభ్యంతరాలపై సీఈవో మీనా కేంద్ర ఎన్నికల సంఘం నుంచి స్పష్టత కోరారు. ఈ మేరకు సీఈఓ ఈసీఐకి లేఖ పంపగా దీనిపై పూర్తి వివరాలను వెల్లడిస్తూ ప్రకటన విడుదల చేసింది. పోస్టల్ బ్యాలెట్ డిక్లరేషన్ పై గెజిటెడ్ అధికారి సంతకం మాత్రమే ఉండి, సీల్ ,హెూదా లేకపోయినా ఆ ఓటు చెల్లుతుందని కేంద్ర ఎన్నికల కమిషన్ స్పష్టం చేసింది. అలాంటి పోస్టల్ బ్యాలెట్లను వాలీడ్ చేయాలని ఆదేశాలిచ్చింది.

పోస్టల్ బ్యాలెట్ విషయంపై న్యాయస్థానంలో విచారణ సైతం ప్రారంభం అయింది. 13ఏ, 13బీకి సంబంధించిన అన్ని నిబంధనలను

(మిగతా 2లో)

స్వామి ఏమి నీ లీల
వేసుకోగానే తడిచిపోతుంది
విప్పగానే ఆరిపోతుంది



# సజ్జలపై క్రిమినల్ కేసు నమోదు చేసి వెంటనే అరెస్ట్ చేయాలి: దేవినేని ఉమా



రూల్స్ పాటించే వాళ్లు కౌంటింగ్ సందర్భంగా వైసీపీ ఏజెంట్లుగా కూర్చోవద్దని ఏపీ ప్రభుత్వ సలహాదారు సజ్జల రామకృష్ణారెడ్డి చెబుతున్నారని టీడీపీ సీనియర్ నేత దేవినేని ఉమా ఆరోపించారు. ప్రభుత్వం నుంచి లక్షల రూపాయలు జీతం తీసుకుంటున్న సజ్జల ఇలాంటి సలహాలు ఇస్తున్నారని మండిపడ్డారు. ఇలాంటి చట్ట వ్యతిరేక వ్యాఖ్యలు చేస్తున్న సజ్జలపై క్రిమినల్ కేసు నమోదు చేసి వెంటనే అరెస్ట్ చేయాలని డిమాండ్ చేశారు.

నిబంధనలు పాటించేవాళ్లు ఎన్నికల ఏజెంట్లుగా వెళ్లొద్దని చెబుతున్నాడని... కూటమి పార్టీల ఏజెంట్లపై గొడవలకు దిగే వాళ్లే కౌంటింగ్ కు వెళ్లాలని సజ్జల సూచిస్తున్నట్టుగా ఉందని ఉమా విమర్శించారు.

మనమేమీ రూల్స్‌ను పాటించడం కోసం కౌంటింగ్ హాల్లోకి వెళ్లడం లేదని సజ్జల చెప్పడం దేనికి నిదర్శనం అని ప్రశ్నించారు. సజ్జల వ్యాఖ్యలు చూస్తుంటే, అతడికి చట్టంపై, ఈసీ నిబంధనలపై ఎంత గౌరవం ఉందో అర్థమవుతోందని దేవినేని ఉమా వ్యాఖ్యానించారు.

## పంచాంగం

శుక్రవారం 31-05-2024
క్రోధి నామ సంవత్సరము
ఉత్తరాయణం, వసంతరుతువు
వైశాఖమాసం

| | |
|---|---|
| తిథి | : బ. అష్టమి ఉ. 08.39 |
| నక్షత్రం | : పూర్వాభాద్ర తె. 04.16 |
| వర్జ్యం | : తె. 12.08 ల 01.36 |

## జూన్ 1న పంచముఖఆంజనేయస్వామి దేవాలయం లో హనుమజ్జయంతి వేడుకలు





భీమునిపట్నం, (విశాఖ సమాచారమ్): స్థానిక చిట్టివలస జ్యూట్ రామాలయ గ్రూప్ దేవాలయ ప్రాంగణంలో గల పంచముఖ ఆంజనేయస్వామి దేవాలయంలో శనివారం (జూన్ 1) నాడు హనుమజ్జయంతి వేడుకలు నిర్వహించునున్నట్లు అర్చకులు ఆకెళ్ళ భాగ్యరాజ్ శర్మ, రవి గణేష్ శర్మలు తెలిపారు. స్థానికంగా గురువారం వారు మాట్లాడుతూ గ్రూపు దేవాలయాల వ్యవస్థాపకులు, గురు స్వామి దివంగత ఆకెళ్ళ నర్సింహమూర్తి (బుచ్చి స్వామి) ఆశీస్సులతో దేవాలయ కమిటీ నిర్వహణలో హనుమజ్జ యంతి సందర్భంగా 24 అడుగుల పంచముఖి ఆంజనేయ స్వామికి ఉదయం 5 గంటలకు సింధూర, భూర్జ పత్రాల (తమలపాకులు) తో అర్చనలు పూజలు, అభిషేకములు క్షీర, పంచామృతభిషేఖములు, సహస్ర నామార్చన, రామ గాయత్రి హెూమం నిర్వహించనున్నామని, మధ్యాహ్నం దేవాలయ ప్రాంగణంలో అన్న సమారాదన, సాయంత్రం స్వామి వారి ఉత్సవ విగ్రహంను ప్రత్యేక పల్లకీలో ఉంచి పురవీధులలో ఊరేగింపు నిర్వహించనున్నామని కావున భక్తులు యావన్మంది ఆంజనేయ స్వామి వారి పూజా కార్యక్రమంలో పాల్గొని స్వామి వారిని దర్శించుకొని స్వామి వారి కృపకు పాత్రులు కావాలని అర్చకులు భాగ్యరాజ్ శర్మ, రవి గణేష్ శర్మ కోరుతున్నారు.

## ఓట్ల లెక్కింపు ప్రక్రియ నిర్వహణకు సర్వం సిద్ధం



అమలాపురం: ప్రశాంత వాతావరణంలో స్వేచ్ఛాయుతంగా ఓట్ల లెక్కింపు ప్రక్రియ నిర్వహణకు సర్వం సిద్ధం చేసినట్లు జిల్లా కలెక్టర్ ఎన్నికల అధికారి హిమాన్షు శుక్లా తెలిపారు. గురువారం శ్రీనివాస ఇంజనీరింగ్ కళాశాలలో ఓట్ల లెక్కింపు ప్రక్రియ నిర్వహణ ఏర్పాట్లను ఆయన అధికారులతో కలిసి పర్యవేక్షించారు. సార్వత్రిక ఎన్నికలకు సంబంధించి రానున్న జూన్ 4వ తేదీ ఉదయం ఏడు గంటలకు కాట్రేనికోన మండలం చేయ్యేరు గ్రామంలోని శ్రీనివాస ఇంజనీరింగ్ కళాశాలలో స్ట్రాంగ్ రూములు ఓపెన్ చేసి కౌంటింగ్ ప్రక్రియను ఎనిమిది గంటలకు ప్రారంభిస్తారన్నారు. తొలుతగా పోస్టల్ బ్యాలెట్ లెక్కింపును ప్రారంభించి ఉదయం 8:30 గంటలకు అసెంబ్లీ నియోజక వర్గాలు, పార్లమెంట్ సెగ్మెంట్ కు ఇవిఎం లో నిక్షిప్తమై ఉన్న ఓట్ల లెక్కింపు ప్రక్రియ ప్రారంభిస్తారన్నారు. కౌంటింగ్ నేపథ్యంలో నాలుగో తేదీ ఇంజనీరింగ్ కళాశాలకు రెండు వైపులా అనాతవరం వైపు, కాకినాడ వైపు ట్రాఫిక్ ను దారి మళ్లిస్తారన్నారు. ఈ ట్రాఫిక్ మళ్లింపు వివరాలను ప్రజలకు ముందుగా మీడియా ద్వారా ప్రకటిస్తారన్నారు. ఫెసిలిటేషన్ కేంద్రాలు, ఓం ఓటింగ్, అత్యవసర సేవలు, పోలింగ్ సిబ్బంది ఉద్యోగుల పోస్టల్ బ్యాలెట్ పత్రాలను ఒక టేబుల్ పైన, సర్వీస్ ఓట్లను మరొక టేబుల్ పైన లెక్కిస్తారన్నారు. జిల్లాలో రాజోలు అసెంబ్లీ నియోజకవర్గ ఎన్నికల ఫలితం మొదటగా వెలువడే అవకాశం ఉందన్నారు ఎన్నికల మీడియా కేంద్రంలో హైస్పీడ్ ఇంటర్నెట్ సౌకర్యం ద్వారా ఎప్పటికప్పుడు రౌండ్ల వారీగా ఎన్నికల ఫలితాలను ఆన్లైన్లో పంపిస్తారన్నారు. కౌంటింగ్ కేంద్రం వద్ద ప్రజలు గుంపులుగా రావాల్సిన అవసరం లేదని ఇంటిలో ఎన్నికల ఫలితాలను టీవీ ద్వారా వీక్షించ వచ్చునని ఆయన స్పష్టం చేశారు. కౌంటింగ్ సందర్భంలో బాణసంచా మద్యం విక్రయాలపై మరియు లూజు పెట్రోల్ అమ్మకాలపై పూర్తిగా నిషేధం విధించామన్నారు. ప్రశాంత వాతావరణానికి విఘాతం కలిగించే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. జిల్లా వ్యాప్తంగాను మరియు కౌంటింగ్ కేంద్రానికి రెండు కిలోమీటర్ల పరిధిలో 144 సిఆర్పిసి సెక్షన్‌ను అమలు చేస్తామన్నారు. పోలింగ్ ప్రక్రియ మాదిరిగానే కౌంటింగ్ ప్రక్రియలో కూడా పూర్తిగా సంయమనం పాటించాలని ఆయన సూచించారు. కౌంటింగ్ పారదర్శకంగా, పకడ్బందీగా అప్రమత్తత కచ్చితత్వంతో సిబ్బంది పనిచే యాలని, కౌంటింగ్ కేంద్రంలో తప్పిదాలకు పాల్పడే సిబ్బందిపై కఠిన చర్యలు తీసు కుంటామని హెచ్చరించారు. శాంతి భద్రతలకు విఘాతం కలుగకుండా ఫలితాలు సజావుగా వచ్చేలా వ్యవహ రించాలని తెలిపారు. సిబ్బంది ఎక్కడా స్వంత నిర్ణయాలు, ఆలోచనలు, ప్రయోగాలు చేయరాదని, ఎన్నికల నియమావళి తప్పక పాటించాలన్నారు. ఏజెంట్లతో సమన్వయంతో, సహనంతో పనిచేయాలని ఆయన సూచించారు. ఏడు అసెంబ్లీ నియోజకవర్గాలు, పార్లమెంట్ సెగ్మెంట్ నియోజకవర్గ లెక్కింపు కేంద్రాలను ఆయన తనిఖీ చేశారు. పోస్టల్ బ్యాలెట్, ఇవిఎం ఓట్ల లెక్కింపునకు వేర్వేరుగా ఏర్పాటు చేసిన కౌంటింగ్ కేంద్రాలను పరిశీలించారు. కేంద్రాల్లో ఏర్పాటు చేసిన టేబుళ్ల, సిబ్బంది కూర్చునే విధానం, లెక్కింపు ఏజెంట్లు, ఆర్ఓలు, సూక్ష్మ పరిశీలకుల సీటింగ్ ఏర్పాట్లు, లెక్కింపు కేంద్రాలకు చేరుకునేందుకు ఏర్పాటు చేసిన మార్గ సూచికలు, బారికేడ్లను పరిశీలించారు. ఏజెంట్లు, సిబ్బంది వచ్చి వెళ్లేందుకు మార్గాలను ఆయన పరిశీలించారు. స్ట్రాంగ్ రూముల నుంచి ఇవిఎంలను నేరుగా లెక్కింపు కేంద్రాలకు తీసుకువచ్చే మార్గాలను పరిశీలించారు. రిటర్నింగ్ అధికారులకు సూచనలు చేస్తూ ఆయన పలు ఆదేశాలను జారీ చేశారు. ఈ కార్యక్రమంలో డిఆర్ఒ ఎం.వెంకటేశ్వర్లు, రిటర్నింగ్ అధికారులు జి.కేశవర్ధన్ రెడ్డి, ఎ. శ్రీరామచంద్రమూర్తి, కలెక్టరేట్ పరిపాలనాధికారి సిహెచ్. వీరాంజనేయ ప్రసాద్, తదితరులు పాల్గొన్నారు.

## సమైక్యతా భావాలకు ప్రతిబింబాలు క్రీడలు



విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్): కుల మత,జాతి వర్ణ భేదాలు ఎరగని క్రీడలు జాతీయ సమైక్యతా భావాలకు ప్రతిబింబాలని, అయోధ్యలో జరగనున్న అంతర్జాతీయ పోటీలకు అర్హత సాధించిన విశాఖ అథ్లెట్స్ తమ సత్తా చాటి విజేతలుగా తిరిగి రావాలని ఇండియా మాస్టర్ అథ్లెట్స్ సెక్రటరీ జనరల్ మంగ వరప్రసాద్ విశాఖ అథ్లెట్స్ కు పిలుపునిచ్చారు.

ఇటీవల ముంబైలో నిర్వహించిన "43వ నేషనల్ మాస్టర్స్ అథ్లెటిక్స్ చాంపియన్షిప్-2024" లో ఆంధ్రప్రదేశ్ తరపున విశాఖ నుండి వెళ్లి స్వర్ణ, రజిత, కాంశ్య పతకాలను సాధించిన అథ్లెట్స్ మురళీనగర్ వైశాఖి స్పోర్ట్స్ పార్క్‌లో ఏర్పాటు చేసిన సమావేశంలో వరప్రసాద్ ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు.

ఈ కార్యక్రమంలో వైశాఖి స్పోర్ట్స్ పార్క్ కార్యదర్శి పి.ఎస్.ఎన్. రాజు, జనకులం ఫౌండేషన్ ధర్మకర్త సిహెచ్.శ్రీనివాస రాజు, విశాఖ వెటరన్ అథ్లెట్స్ అసోసియేషన్ కార్యదర్శి ఎల్.వి. సుధాకర్, కోశాధికారి యం.రామారావు పాల్గొని అయోధ్యలో జరగనున్న అంతర్జాతీయ పోటీలలో తలపడనున్న విశాఖ అథ్లెట్స్ దువ్వూరి. సరోజినీ, టి.సుధాకర్, అమిత్ లక్ష్మణరావు పాటిల్, కె.బి.వై.ఎం.కృష్ణ ప్రసాద్, టి.డీ.శశి కుమార్, శ్రీరామకృష్ణ, జితేంద్ర కుమార్‌లకు టీ షర్ట్‌లను అందజేశారు.

## (మొదటి పేజీ తరువాయిలు)

### కౌంటింగ్ కేంద్రాల్లో అలజడి సృష్టిస్తే వెంటనే అరెస్ట్ చేస్తాం

సీల్-సంతకంపై స్పష్టత ఇచ్చామని ముఖేశ్ కుమార్ మీనా వెల్లడించారు. ఈ విషయంలో అనుమానాలు నివృత్తి చేసేందుకే ఈసీ దృష్టికి తీసుకెళ్లామని చెప్పారు. ఈసీ మరోసారి స్పష్టమైన మార్గదర్శకాలు ఇచ్చిందని తెలిపారు.

### రామ జన్మస్థలం కోసం తొలి యుద్ధం చేసింది వారే

నిర్ణయాలు తీసుకోవాలో కూడా నిర్ణయించామన్నారు. 125 రోజుల రోడ్‌మ్యాప్ సిద్ధంగా ఉందన్నారు. వారణాసి ఎంపీగా కాశీని అన్ని విధాలుగా అభివృద్ధి చేశానన్నారు. మధ్యప్రదేశ్‌లో రవిదాస్ ఆలయానికి శంకుస్థాపన చేయడం నాకు దక్కిందని ప్రధాని అన్నారు. అయోధ్యలో రాముడి ఆలయాన్ని నిర్మించాం. మహర్షి వాల్మీకి విమానాశ్రయాన్ని నిర్మించామన్న మోదీ, ఆదంపూర్ విమానాశ్రయానికి గురు రవిదాస్ పేరు పెట్టాలని కోరుకుంటున్నానన్నారు. ప్రభుత్వం ఏర్పాటయ్యాక ఇది అమలులోకి వస్తుందన్నారు.

అలాగే కాంగ్రెస్‌తో పాటు ఆమ్ ఆద్మీ పార్టీపై తీవ్ర స్థాయిలో విరుచుకుపడ్డారు ప్రధాని మోదీ. రెండు పార్టీలు అవినీతిలో కూరుకుపోయాయని అన్నారు. ఇండి కూటమి స్వార్థ రాజకీయాలు దేశానికి చాలా నష్టాన్ని కలిగించాయని ప్రధాని అన్నారు. ఓటు బ్యాంకు విషయంలో సీఏఏను భారత కూటమి వ్యతిరేకిస్తోంది. ఓటు బ్యాంకు కోసం రామమందిరాన్ని వ్యతిరేకిస్తూనే ఉన్నారు. ప్రతిపక్షాలు మత ప్రాతిపదికన రిజర్వేషన్లు కల్పించాలన్నారు. ఎమర్జెన్సీ సమయంలో రాజ్యాంగాన్ని ఉక్కిరిబిక్కిరి చేశారు. 1984లో జరిగిన అల్లర్లలో సిక్కుల మెడకు టైర్లు కట్టి తగులబెట్టారని మోదీ గుర్తు చేశారు.

దళితులు, వెనుకబడిన తరగతుల రిజర్వేషన్లను ఎవరూ తీసుకోరని ప్రధాని మోదీ మరోసారి స్పష్టం చేశారు. రిజర్వేషన్లకు సంబంధించి భారత కూటమి ఉద్దేశాలు ప్రమాదకరమైనవన్న మోదీ. దళితులు, వెనుకబడిన తరగతుల నుంచి రిజర్వేషన్లు లాక్కొని ముస్లింలకే ఇవ్వాలని చూస్తున్నారన్నారు. కాంగ్రెస్ అవినీతికి తల్లి. అవినీతిలో కాంగ్రెస్ డబుల్ పీహెచ్‌డీ చేసినట్లు తెలుస్తోంది. అవినీతిలో కూరుకుపోవడానికి కాంగ్రెస్‌కు 60 ఏళ్లు పట్టిందని ప్రధాని అన్నారు. ఢిల్లీ మద్యం కుంభకోణం ప్రపంచానికి తెలిసిందేనని కేజ్రీవాల్‌పై ఘాటు వ్యాఖ్యలు చేశారు.

### కేరళను తాకిన నైరుతి రుతుపవనాలు

మొత్తం వ్యవసాయ ఉత్పత్తిలో ఈ సాగు భూమి నుంచి ఏకంగా 40% దిగుబడి వస్తుంది. అందుకే భారత ఆహార భద్రత, ఆర్థిక స్థిరత్వంలో నైరుతి రుతు పవనాలు కీలక పాత్ర పోషిస్తాయి. ఇక, ఈ ఏడాది లానినా అనుకూల పరిస్థితులు, భూమధ్యరేఖ వద్ద పసిఫిక్ మహాసముద్రం చల్లబడడం ఆగస్టు-సెప్టెంబరు నాటికి ప్రారంభమయ్యే అవకాశం ఉన్నందున ఈ రుతుపవనాల సీజన్‌లో సాధారణం కంటే ఎక్కువ వర్షం కురుస్తుందని గత నెలలో ఐఎండీ అంచనా వేసింది.

వాయవ్య, తూర్పు, ఈశాన్య రాష్ట్రాల్లోని కొన్ని ప్రాంతాలు మినహా దేశంలోని చాలా ప్రాంతాల్లో సాధారణం కంటే ఎక్కువ వర్షపాతం నమోదయ్యే అవకాశం ఉందని పేర్కొంది. 1951 నుంచి 2023 వరకు ఎల్‌నినో తర్వాత లానినా వచ్చిన సందర్భాల్లో భారత్‌లో తొమ్మిదిసార్లు మంచి వర్షాలు కురిశాయని తెలిపింది. అందుకు అనుగుణంగానే ఈ ఏడాది రుతుపవనాల కదలిక ఉందని వివరించింది.

### ఏపీ ఈసెట్ ఫలితాల విడుదల

తెలిసిందే. ఈ పరీక్షకు మొత్తం 36, 369 మంది విద్యార్థులు హాజరయ్యారు. ఏపీ ఈసెట్ 2024 జవాబు కీని మే 10న విడుదల చేసిన అధికారులు.. ఇవాళ ఉదయం 11 గంటల తర్వాత ఫలితాలను రిలీజ్ చేశారు.

### దేశం కోసం 100 సార్లైనా జైలుకు వెళ్తా-గర్వంగా ఉందన్న కేజ్రీవాల్

గళం విప్పుతున్నాను. అలాంటి గుండాగిరికి వ్యతిరేకంగా నేను జైలుకు వెళతాను" అని కేజ్రీవాల్ అన్నారు.

పంజాబ్‌లోని మొత్తం 13 లోక్‌సభ స్థానాలకు జూన్ 1న చివరి దశలో పోలింగ్ జరగనుంది. ప్రతిపక్ష ఇండియా కూటమిలో భాగమైన ఆప్, కాంగ్రెస్ రాష్ట్రంలో విడివిడిగా పోటీ చేస్తున్నాయి.

### ఏపీలో ప్రభుత్వం ఏర్పాటుపై మరోసారి స్పందించిన సీఎం

చారిత్రాత్మక తీర్పుతో సరిగ్గా ఐదేళ్ల క్రితం ఇదే రోజున మన పార్టీ అధికారంలోకి వచ్చింది. కులం, మతం, ప్రాంతం, రాజకీయాలు చూడకుండా ప్రతి కుటుంబానికీ మంచి చేసింది. ప్రజలందరి దీవెనలతో మళ్లీ ఏర్పాటుకానున్న మన ప్రభుత్వం ఇదే మంచిని కొనసాగిస్తూ రాష్ట్ర సమగ్రాభివృద్ధి.

### ఏబీ వెంకటేశ్వరరావుకు హైకోర్టులో ఊరట

విచారణ జరిపిన క్యాట్ ఆయన సస్పెన్షన్‌ను రద్దు చేస్తూ నిర్ణయం తీసుకుంది. ఏబీవీకి వెంటనే పోస్టింగ్ ఇవ్వాలని.. సస్పెన్షన్ కాలానికి జీతభత్యాలు చెల్లించాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని ఆదేశించింది. క్యాట్ నిర్ణయాన్ని సవాల్ చేస్తూ రాష్ట్ర ప్రభుత్వం ఉన్నత న్యాయస్థానంలో పిటిషన్ దాఖలు చేసింది. దీనిపై విచారణ చేపట్టిన హైకోర్టు.. క్యాట్ ఉత్తర్వులను సస్పెండ్ చేసేందుకు నిరాకరించింది.

### ఏపీలో పోస్టల్ బ్యాలెట్లపై ఈసీ కీలక నిర్ణయం

ముందుగానే ప్రకటించారని పిటిషనర్ అడ్వకేట్ వాదనలు వినిపించారు. పోస్టల్ బ్యాలెట్‌లో స్క్రూటినీ చాలా ముఖ్యమని ఈసీఐ నిబంధనల ప్రకారం గెజిటెడ్ అధికారి సంతకం లేకపోతే దాన్ని రద్దు చెయ్యాలని చెప్పారు. అర్ఓసీలు సంతకంతోనే ఓట్ వాలిడ్ అవుతుందని పేర్కొన్నారు. ఈ నిబంధనలు ఈసీ ముందుగానే చెప్పిందని పిటిషనర్ అడ్వకేట్ వాదనలు వినిపించారు.


## మోహన వెంకట రెస్ట్ హోమ్స్ (రి)

ప్రశాంతినగర్, తిరుపతి: ఫోన్ : 9393932718

మీరు ప్రతీఏటా తిరుపతి-తిరుమల పుణ్యక్షేత్రంలోని శ్రీవేంకటేశ్వర, పద్మావతి అమ్మవార్ల దర్శనం ఇష్టంగా చేసుకుంటూ ఉంటారు. రోజు రోజుకు పెరుగుతున్న భక్తుల కారణంగా ఇప్పుడు తిరుపతిలో గాని, తిరుమలలో గాని వసతి చాలా కష్టమవుతోంది.

ఇలాంటి సమస్యకు పరిష్కారంగా తిరుపతిలో (బస్‌స్టాండ్ రైల్వేస్టేషన్‌లకు కేవలం 8.5 కి.మి. దూరంలో) ప్రకృతి వనరులతో 14 ఎకరాల స్థలంలో ప్రశాంతినగర్ నిర్మాణంలో ఉంది.

అనేక అధునాతన సౌకర్యాలతో సుమారు 500 స్టూడియో అపార్ట్‌మెంట్లు మీకు అందుబాటులోకి వస్తున్నాయి. ఇప్పటికే 40 అపార్ట్‌మెంట్లతో ఒక బ్లాక్ సిద్ధంగా ఉంది. 24X7 రవాణాసౌకర్యం కూడా యాజమాన్యం కల్పించింది.

సంవత్సరానికి 5 రోజులు ఈ సుఖప్రదమైన ఆవాసం పొందడానికి మీకు ఇప్పుడు చక్కని అవకాశం లభిస్తోంది. కేవలం ఒక లక్షరూపాయలు (+ 18శాతం జీఎస్టీ చెల్లించి) ఒక సింగిల్ బెడ్ అపార్ట్‌మెంట్‌ను మీరు ఒక సంవత్సరంలో 5 రోజులు చొప్పున 12 ఏళ్ల పాటు వినియోగించుకోవచ్చును.

లభించే సదుపాయాలు : ఆన్‌లైన్ ద్వారా బుకింగ్ సదుపాయం. 24X7 రవాణా సౌకర్యం. మీరు స్వయంగా కూడా వాహనాలు నడపవచ్చు. (2,4 వీలర్ ఎలక్ట్రిక్ వాహనాలు) 24X7 క్లినిక్, గదిలో ఫ్రిజ్, మంచం, పరుపు, ఏసీ, సోఫా, టేబుల్, ఎల్‌పీజీ స్టౌ, గిన్నెలతో సహా కిచెన్.

పూర్తి శాఖాహార భోజన, ఫలహారశాల, అన్నిరకాల వస్తుసామాగ్రి దుకాణములు, వాకింగ్ ట్రాక్, ఈతకొలను, ఔషధ మొక్కలతో కూడిన వనసంపదల ఉద్యానవనం. అహ్లాదకరమైన ఆధ్యాత్మిక సంగీతభరిత వాతావరణం, ఉచిత వైఫై లభిస్తాయి.

24×7 రక్షణ, లాండ్రీ, ఇతర సేవలు లభిస్తాయి.

వివరములకు సంప్రదించండి.

9393949345, 8247526179

## "ఆసరా - ఆశ్రయం"

మనిషికి మనిషి ఆసరా. భార్యకు భర్త, భర్తకు భార్య ఆసరా.

ఆశరా కోసమే చీమలు, పక్షుల సమూహం గొర్రెల, మేకల మందలు మిడతల దండు, తేనెటీగలు, మూగ జీవాలన్నీ, ఆసరాను ఆశ్రయిస్తాయి, స్వాగతిస్తాయి, వాటి ఐక్యతను చాటుతాయి.

ఆసరా లేనిదే ప్రాణికోటి మనుగడ కొనసాగటం కష్టం. ఒకరికొకరు ఆసరా.

ప్రజలకు ప్రభుత్వాలు ఆసరా.

ప్రభుత్వాలకు ప్రజానీకం ఆసరా.

ఆసరాని ఆశ్రయం అని కూడా అనవచ్చు.

ధనవంతునికి పేదవాడు ఆసరా.

నేడు ధనవంతులకు ప్రభుత్వాలు ఆసరా.

అలాగే ప్రజాస్వామ్యంలో అందునా ఎన్నికల సమయంలో ఆ ధనవంతులే ప్రభుత్వాలను నిలబెడుతున్నాయి అన్నది నిర్వివాదాంశం.

ఇది ఆసరా కాదు స్వార్థం స్వప్రయోజనం కోసమే.

పిల్లలకు తల్లితండ్రులు తల్లి తండ్రులకు పిల్లలు ఆసరా.

ప్రేమలు, పెళ్లిళ్ల ఆసరాకోసమే. బంధాలు, బంధుత్వాలు, స్నేహాలు, ఆసరా కోసమే.

ప్రతీ ప్రాణి ఆశించేది ఆసరా.



చివరకు దైవంకి మొక్కుతాం ఆసరా కోసమే. ఆసరా ఆశ్రయం కోసమే.

డా. నండూరి రామక్రిష్ణ

## క్రీడాకారులకు ఆచార్య విజయ మోహన్ అభినందనలు



తమిళనాడులో ఈనెల 31వ తేదీ నుంచి నిర్వహించనున్న ఆల్ ఇండియా ఇంటర్ యూనివర్సిటీ బాల్ బ్యాడ్మెంటన్ పోటీలకు ఆంధ్ర యూనివర్సిటీ జట్టు ఎంపిక అయ్యింది. ఈ సందర్భంగా బుధవారం ఎంపికైన క్రీడాకారులను ఆంధ్ర యూనివర్సిటీ డైరెక్టర్ ఆఫ్ ఫిజికల్ ఎడ్యుకేషన్ ఆచార్య విజయమోహన్ అభినందించారు. క్రీడాకారులు పోటీలో అద్భుత ప్రతిభ కనబరచాలని ఆకాంక్షించారు.

## జమ్మూ కాశ్మీర్‌లో 150 అడుగుల లోయలో పడిన బస్సు, 21 మంది మృతి



జమ్మూ కాశ్మీర్‌లో ఘోర రోడ్డు ప్రమాదం జరిగింది. జమ్మూ జిల్లాలో ఓ బస్సులో భారీ లోయలో పడిపోయింది. ఈ సంఘటనలో బస్సులో ప్రయాణిస్తున్న 21 మంది ప్రయాణికులు స్పాట్‌లోనే చనిపోయినట్లు సమాచారం. ఇక అందులోని మరో 40 మంది ప్రయాణికులకు తీవ్ర గాయాలు అయ్యాయి. జమ్మూ - పూంచ్ జాతీయ రహదారిపై చోకీ చోరా బెల్ట్‌లోని తంగ్లీమోర్ ప్రాంతంలో జరిగిన ఈ ఘోర రోడ్డు ప్రమాదం గురించి స్థానికులు ఇచ్చిన సమాచారంతో పోలీసులు, అధికారులు ఘటనా స్థలానికి చేరుకున్నారు.

యూపీ 81 సీటీ 4058 రిజిస్ట్రేషన్ నంబర్ గల బస్సు తంగ్లీమోర్ వద్ద లోయలో పడిపోయింది. ఈ ఘటనలో 21 మంది మృతి చెందగా 40 మంది తీవ్రంగా గాయపడినట్లు అధికారులు తెలిపారు. ఇక ఈ ఘటనలో గాయ పడిన వారిని సమీపంలో ఉన్న అక్నూర్ హాస్పిటల్, జమ్మూలోని గవర్నమెంట్ మెడికాల్ కాలేజీ ఆస్పత్రికి తరలించి చికిత్స అందిస్తున్నారు.

హర్యానాలోని కురుక్షేత్ర నుంచి జమ్మూ కాశ్మీర్‌లోని రియాసీ జిల్లాలో ఉన్న శివ్ ఖోరీకి యాత్రికులను తీసుకువెళ్తుండగా బస్సు ప్రమాదానికి గురైనట్లు తెలుస్తోంది. ఘాట్ రోడ్డులో ప్రయాణిస్తుండగా బస్సు రోడ్డుపై నుంచి జారిపోయి లోయలోకి దూసుకెళ్లినట్లు తెలుస్తోంది. ఆ బస్సు 150 అడుగుల లోతైన లోయలో పడిపోయినట్లు పోలీసులు తెలిపారు.

## మేడ పైనుండి ప్రమాదవసాత్తుకింద పడి వ్యక్తిమృతి



భీమునిపట్నం, (విశాఖ సమాచారమ్): వేసవి ఎండ వేడిమి తాళలేక మేడ పై గల బాల్కనీ పిట్టగోడకు అనుకొని పడుకొని ఉన్న ఓ వ్యక్తి ప్రమాదవశాత్తు జారి కింద పడి మృతి చెందిన వైనమిది. దీనికి సంబంధించి భీమిలి సి ఐ రమేష్ గురువారం వెల్లడించిన వివరాలు ఇలా ఉన్నాయి. భీమిలి జోన్ తగరపువలస పరిధి బాలాజీ నగర్ వద్ద ఓ అపార్ట్మెంట్‌లో నివాసం ఉంటున్న నీలాపు శ్రీను (37) (తండ్రి నర్సింగరావు) వివాహితుడు. ఇతనికి భార్య రాజేశ్వరి(35) కుమారుడు చరణ్(12), కుమార్తె శరణ్య (8) గలరు. శ్రీను కారు డ్రైవర్ గా వృత్తిని కొనసాగిస్తూ కుటుంబ పోషణ చేస్తున్నాడు. అయితే బుధవారం (29 వ తేదీ) నాడు భీమిలి మండలం చిప్పాడ గ్రామ దేవత సుత్తమ్మ తల్లి జాతర సందర్భంగా శ్రీను కుటుంబంతో కలిసి చిప్పాడ వెళ్లాడు. అక్కడ ఎక్కువగా ఉక్కపోత ఉందని అక్కడ ఉండలేనని తన భార్యకు చెప్పి తిరిగి రాత్రి ఇంటికి వచ్చేసాడు. ఇంటికి వచ్చి స్నానం చేసిన తరువాత శ్రీను వేడి వాతావరణం వల్ల ఇంట్లో పడుకోలేక పైన బాల్కనీ వద్ద పిట్ట గోడ వద్ద విశ్రమించాడు. అయితే అర్ధరాత్రి 12 గంటల సమయం లో కింద ఏదో పెద్ద శబ్దం విని సెల్లారు లో పడుకొని ఉన్న కాపలాదారుడు వై సూరిబాబు ఉలిక్కి పడి లేచి శబ్దం వచ్చిన చోట చూడగా అక్కడ నీలాపు శ్రీను గాయలతో పడి ఉండడం గమనించి వెంటనే అతని భార్య రాజేశ్వరికీ ఫోన్ ద్వారా సమాచారం అందించాడు. ఆమె బంధువులను తోడు తీసుకొని తన ఇంటికి సెల్లార్ ప్రాంతం లో చూడగా భర్త పడి ఉండడాన్ని గమనించి వెంటనే 108 వాహనం కు సమాచారం అందించింది.సిబ్బంది వచ్చి చూడగా అప్పటికే శ్రీను మృతి చెందాడు. భార్య రాజేశ్వరి ఇచ్చిన ఫిర్యాదు మేరకు భీమిలి ఎస్ ఐ హరీష్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## పూరీ జగన్నాథుని చందనోత్సవంలో అపశ్రుతి బాణాసంచా పేలి 15 మందికి తీవ్ర గాయాలు



ప్రసిద్ధ పుణ్యక్షేత్రం పూరీ జగన్నాథుని ఆలయ ఉత్సవంలో అపశ్రుతి చోటు చేసుకుంది. స్వామివారికి ఉత్సవాన్ని తిలకించేందుకు వచ్చిన భక్తులపై బాణసంచా నిప్పులు పడి 15 మంది గాయపడ్డారు. పూరీలోని నరేంద్ర పుష్కరిణిలో జగన్నాథుడికి బుధవారం రాత్రి చందన ఉత్సవం నిర్వహించారు. స్వామివారికి జరిగే చందన వేడుకను తిలకించేందుకు భక్తులు పెద్ద సంఖ్యలో తరలివచ్చారు. ఈ క్రమంలో కొంతమంది భక్తులు టపాసులు పేల్చడంతో నిప్పురవ్వలు సమీపంలో బాణసంచా నిల్వ ఉంచిన చోటపడ్డాయి. దీంతో పెద్దఎత్తున పేలుడు సంభవించి పలువురు గాయపడ్డారు.

అగ్నిప్రమాదం నుంచి తమ ప్రాణాలు కాపాడుకునేందుకు కొంతమంది పుష్కరిణిలోకి దూకారు. ఘటనలో గాయపడినవారిని చికిత్స కోసం పూరీ జిల్లా ఆసుపత్రికి పోలీసులు తరలించారు. వీరిలో నలుగురి పరిస్థితి విషమంగా ఉన్నట్లు అక్కడ వైద్యుడు తెలిపారు. ఈ ఘటనపై ఒడిశా ముఖ్యమంత్రి నవీన్ పట్నాయక్ తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. బాధితులకు మెరుగైన చికిత్స అందించాలని అధికారులను ఆదేశించారు. మొత్తం ఖర్చును ప్రభుత్వమే భరిస్తుందని, సీఎం సహాయ నిధి నుంచి చెల్లిస్తామని నవీన్ పట్నాయక్ హామీ ఇచ్చారు.

మరోవైపు, జగన్నాథుని రథయాత్రకు శ్రీక్షేత్రంలో ఏర్పాట్లు కొనసాగుతున్నాయి. రథచక్రాలకు ఇరుసుల అమరిక ఘట్టం బుధవారం నిర్విఘ్నంగా సాగింది. దీన్ని బొపురి యాత్రగా పేర్కొంటారు. అక్షయతృతీయ నుంచి ఆలయ ఆవరణలో నందిఘోష్, తాళధ్వజ, దర్పదళన్ రథాల తయారీ పనులు ప్రారంభించిన విషయం తెలిసిందే. తొలుత చక్రాలు తయారు చేసి వాటికి ఇరుసులు అమర్చడం అత్యంత కీలకం. వైశాఖ బహుళ పక్షమి షష్టి తిథిని పురస్కరించుకొని ఇరుసుల అమరిక పనులు చేపట్టారు. జగన్నాథ, బలభద్ర, సుభద్రల మెడలోని పూల మాలలు తెచ్చి మూడు రథాల చక్రాల ఇరుసుల వద్ద ఉంచి పూజలు నిర్వహించారు.

## 15 రోజుల అనంతరం నేడు రాష్ట్రానికి తిరిగి రానున్న జగన్



ఆంధ్ర ప్రదేశ్: విదేశీ పర్యటన ముగించుకుని సీఎం జగన్, భారతి దంపతులు శుక్రవారం రాష్ట్రానికి రానున్నారు. గురువారం రాత్రి వారు లండన్ నుంచి తిరుగు ప్రయాణమయ్యారు. శుక్రవారం ఉదయం గన్నవరం విమానాశ్రయానికి చేరుకోనున్నారు.

కాగా ఎన్నికలతో బిజీబిజీగా గడిపిన జగన్ ఈ నెల 17న లండన్ పర్యటనకు వెళ్లారు.

అక్కడి నుంచి కుమార్తెలతో కలిసి ఫ్రాన్స్, స్విట్జర్లాండ్లో ఆయన పర్యటించారు. 15 రోజుల అనంతరం రాష్ట్రానికి పయనమవుతున్నారు.

## నేటి నుండి రాష్ట్ర స్థాయి రగ్బీ పోటీలు జిల్లా స్థాయి క్రీడాకారుల ఎంపిక



భీమునిపట్నం, (విశాఖ సమాచారమ్): ఆంధ్రప్రదేశ్ రగ్బీ సంఘము ఆధ్వర్యంలో భీమిలి మండలం తిమ్మాపురం లో గల విజ్ఞాన్ పాఠశాలలో మే 31, జూన్ 1 తేదీలలో రాష్ట్ర స్థాయి రగ్బీ పోటీలను నిర్వహించనున్నట్లు సంఘము జిల్లా అధ్యక్షులు ఎన్.లలిత్ కుమార్ తెలిపారు. రాష్ట్ర స్థాయి పోటీలను పురస్కరించికొని స్థానిక సెయింట్ ఆన్స్ పాఠశాల మైదానంలో బుధవారం సాయంత్రం జిల్లా స్థాయి క్రీడాకారుల ఎంపిక జరిగింది. అండర్ 18 సంవత్సరాల విభాగంలో బాలురు, బాలికల కు జరిగిన ఎంపికలో జిల్లా స్థాయిలో పలు ప్రభుత్వ ఉన్నత పాఠశాలల నుండి విద్యార్థిని, విద్యార్థులు హాజరయ్యారు. వీరిలో బాలికల విభాగంకు 12 మంది, బాలుర విభాగంకు 13 మంది క్రీడాకారులను ఎంపిక చేశామని సంఘము జిల్లా అధ్యక్షులు ఎన్.లలిత్ కుమార్ తెలిపారు. కార్యక్రమంలో కోచ్‌లు, పి.డి.నల్లా శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## జూన్ 15 లోగా హిందీ పరీక్షల ఫీజు చెల్లించాలి

భీమునిపట్నం, (విశాఖ సమాచారమ్): దక్షిణ భారత హిందీ ప్రచార సభ (చెన్నై) ఆధ్వర్యంలో ఈ ఏడాది సెప్టెంబర్‌లో నిర్వహించనున్న వివిధ హిందీ పరీక్షలకు జూన్ 15వ తేదీ లోగా ఫీజులు చెల్లించాలని స్థానిక ఆదర్శ హిందీ ప్రేమీ మండలి తెలిపింది. స్థానికంగా గురువారం విడుదల చేసిన పత్రిక ప్రకటనలో మండలి వ్యవస్థాపక అధ్యక్షులు కె ఎస్ ఆర్ కృష్ణారావు మాట్లాడుతూ సెప్టెంబర్ మాసం రెండవ శనివారం, ఆదివారాలలో నిర్వహించే హిందీ పరిచయ్, ప్రాథమిక, మధ్యమిక, రాష్ట్ర భాష, ప్రవేశిక, రాష్ట్ర భాష విశారద పూర్వార్థ, ఉత్తరార్థ, రాష్ట్ర భాష ప్రవీణ పూర్వార్థ, ఉత్తరార్థ పరీక్షలకు ఎటువంటి అపరాధ రుసుము లేకుండా జూన్ 15లోగా చెల్లించాలని, 10 రూపాయిల అపరాధ రుసుముతో జూన్ 25 లోపు చెల్లించాలని ఆయన స్పష్టం చేసారు. హిందీ పరీక్షల నిమిత్తం తమ మండలి ఆధ్వర్యంలో ఈ ఏడాది కూడా వేసవి శెలవుల్లో విద్యార్థులకు ఉచితంగా శిక్షణ ఇచ్చినట్లు ఆయన ఆ ప్రకటనలో పేర్కొన్నారు.


98859 75742, 63054 61164
గాయత్రి రీడింగ్ రూమ్స్
Timings : 6 am to 11 pm
రండి ప్రశాంతంగా చదువుకోండి
- Individual Cabins
- Mineral Water
- A/C & Non A/C
- Power Backup
- Free Wifi
- Laptop and Mobile Charging Points
- Cabin Lights
- Daily News Paper
- CC TV Surveillance

D.No. 1-15-27, Sriram Nagar, Bhupathi Raju Street, Beside Muthoot Finance Building, Near Bhanugudi Jn., Kakinada

మీరు లావుగా ఉన్నారా?
మీరు సన్నగా ఉన్నారా లావు అవుతారా?
మీకు మోకాళ్లనొప్పుల సమస్య ఉందా?
మీకు మలబద్దకం సమస్య ఉందా?
మీకు గ్యాస్టిక్ సమస్య ఉందా?
మీకు కిడ్నిలో స్టోన్స్ ఉన్నాయా?
మీకు పైల్స్ నయం కావాలా (ఆపరేషన్ లేకుండా)
మీకు మెన్షన్ ప్రాబ్లం ఉందా?
పై సమస్యలకు పరిష్కారం ఒకటే అదే ఆయుర్వేదం ద్వారా చికిత్స పరిష్కారం దొరుకును.
ఆయుర్వేదాన్ని స్వీకరించండి.... ఆరోగ్యంగా జీవించండి....
ఆరోగ్యంగా ఉన్నప్పుడే - అనారోగ్యం గురించి తెలుసుకోండి.
Scan Address
సెల్ : 9391019987, 9391831479

Sugar Free Fitearly | నడివయస్కులకు దివ్య శక్తి ఫిట్ ఎర్లీ | थकावट से सत्वर उपसमन फिट एर्ली
వివిధ వృత్తి, ఉద్యోగాలలో అలసటకు లోనై నీరసించి పోతున్నారా?
మందులు మింగలేక, చక్కెరతో కూడిన ఎనర్జీ బూస్టర్లు సేవించలేకపోతున్నారా?
దిగులు చెందకండి.
"ఫిట్ ఎర్లీ" మిమ్మల్ని నిరంతరం శక్తివంతం గాను, ఉత్సాహవంతంగాను ఉంచుతుంది.
సోయప్రోటీన్, వే ప్రోటీన్, బ్రాహ్మి, హరితకి, సీ భక్తారన్, శొంఠి, తులసి, అశ్వగంధ
తదితర హిమాలయముల నుండి సేకరించిన విశిష్ట వన మూలిక సమ్మిళితమైన "ఫిట్ ఎర్లీ" విశిష్టానుభవం గల పరిశోధకులచే రూపొందించబడింది. అంతేకాక ప్రఖ్యాత వైద్యరంగ పరిశోధన శాలలో అన్ని విధములుగా పరీక్షించబడి సంతృప్తి కరమైన ఫలితాలను ప్రకటించుకోబడిన ఉపాహారం





ఆంధ్రప్రదేశ్‌లో డీలర్‌షిప్ వివరాలకు సంప్రదించండి
ఎస్.వీరభద్రరావు : సెల్: 8247526179
ఈ-మెయిల్: surampudi43@gmail.com
HERBINDO LABS PRIVATE LIMITED HEALTH AND HAPPINESS
Compli
HERBINDO LABS PVT LTD.
2-2-642/1/1/1A, Sadguru Krupa, Street No 16, Amberpet, Hyderabad - 500013, Telangana, India
E-Mail: herbindolabs@gmail.com
Mob: +91 9704885252
GSTN: 36AAECH6684G1ZA
CIN: U24100TG2018PTC127052

## మెదడు చురుగ్గా పనిచేయాలంటే ఈ పండు తప్పక తినాలి



అవకాడో పండు తెలియని వారుండరు. ఈ పండు శరీర ఆరోగ్యానికి ఎంతో మేలు చేస్తుంది. ఈ పండులో ల్యూటిన్, జియాక్సంథిన్ అనే పోషకాలు ఉంటాయి. ఇవి హానికరమైన సూర్య కిరణాల నుంచి కళ్లను రక్షిస్తుంది. అంతేకాకుండా, అవకాడోలో ఉండే యాంటీఆక్సిడెంట్ కంటెంట్ కంటి చూపును మెరుగుపరచడంలో కూడా సహాయపడుతుది. అవకాడోలో మోనోశాచురేటెడ్ కొవ్వు, ఫైబర్ అధికంగా ఉంటాయి.

అవకాడో బరువు తగ్గడానికి కూడా ఉపయోగపడుతుంది. ఫలితంగా స్థూలకాయం నుంచి తేలిగ్గా బయటపడవచ్చు. అవకాడో పండు గుజ్జును చికెపీస్‌తో కలిపి తినవచ్చు. ఉదయం ఆరోగ్యకరమైన అల్పాహారంగా దీనిని తినవచ్చు.

నేటి యువతలో ఒత్తిడి, డిప్రెషన్ సమస్య తలెత్తుతోంది. రోజూ అవకాడో తినడం వల్ల ఈ సమస్యల నుంచి ఉపశమనం పొందవచ్చు. అవకాడోలో ఉండే ఫోలేట్ అనే పదార్థం మంచి మానసిక స్థితిని నిర్వహించడానికి సహాయపడుతుంది.

అవకాడోలో విటమిన్ బి, విటమిన్ బి1, విటమిన్ బి2, విటమిన్ బి3 పుష్కలంగా ఉంటాయి. దీనిలో ఉండే యాంటీ ఇన్‌ఫ్లమేటరీ లక్షణాలు కొలెస్ట్రాల్‌ను నియంత్రించడంలోనూ సహాయపడతాయి.

మటన్, డైరీ ఫుడ్స్ తినడం వల్ల శరీరంలో సంతృప్త కొవ్వుల స్థాయి పెరుగుతుంది. కాబట్టి ఈ సమస్యను నివారించడానికి అవకాడో తినొచ్చు. ఇందులో అసంతృప్త కొవ్వులు ఉంటాయి. అవకాడో శరీరంలోని చెడు కొలెస్ట్రాల్‌ను తగ్గించడం ద్వారా గుండెను ఆరోగ్యంగా ఉంచడంలో సహాయపడుతుంది. అవకాడోలో విటమిన్ ఇ, యాంటీ ఆక్సిడెంట్లు పుష్కలంగా ఉంటాయి. ఇది మీ మెదడును షార్ప్‌గా ఉంచడంతోపాటు అల్జీమర్స్ వంటి వ్యాధుల ప్రమాదాన్ని తగ్గిస్తుంది.

# పనీర్ ఎందుకు మంచిది?



ప్రతి ఇంటి వంటగదిలో కనిపించే ముఖ్యమైన పాల ఉత్పత్తుల్లో పనీర్. పనీర్‌లో ప్రొటీన్లు, విటమిన్లు, మినరల్స్ అధికంగా ఉంటాయి. పనీర్ తినడం వల్ల కలిగే ఆరోగ్య ప్రయోజనాల అన్నీ ఇన్నీ కావు. ప్రొటీన్ మూలం పనీర్. ముఖ్యంగా శాఖాహారులు పనీర్ ఇష్టంగా తింటారు. ఇది శరీర పని తీరుకు అవసరమైన 9 ముఖ్యమైన అమైనో ఆమ్లాలను అందిస్తుంది. ఇతర ఆహారాలతో పోలిస్తే ఇది ఆరోగ్యకరమైనది. దీన్ని రెగ్యులర్‌గా తినవచ్చు.

పనీర్ తక్కువ కార్బోహైడ్రేట్లు, అధిక ప్రొటీన్ కలిగిన ఆహారం. ఇది బరువు తగ్గడానికి సహాయపడుతుంది. పనీర్ తిన్న తర్వాత చాలా సమయంపాటు కడుపు నిండిన అనుభూతిని ఇస్తుంది. కండరాల నిర్మాణంలో పనీర్ సహాయపడుతుంది. అలాగే కండరాల పెరుగుదల, మరమ్మత్తుకు అవసరమైన ప్రొటీన్‌ను అందిస్తుంది.

రక్తంలో చక్కెర స్థాయిలను నిర్వహించడంలోనే ఇది సహాయపడుతుంది. పనీర్‌లో ట్రిప్టోఫాన్ అనే అమైనో యాసిడ్ ఉంటుంది. ఇది ఇన్సులిన్ ఉత్పత్తికి సహాయ పడుతుంది. రక్తంలో చక్కెర స్థాయిలు ఆకస్మికంగా పెరగకుండా నిరోధించడంలో ఇది సహాయపడుతుంది.

ఎముకలు, దంతాల ఆరోగ్య నిర్వహణకు అవసరమైన కాల్షియం, ఫాస్పరస్ పనీర్‌లో అధికంగా ఉంటుంది. పనీర్ రోగనిరోధక శక్తిని పెంచుతుంది. దీనిలో అధిక మొత్తంలో జింక్ ఉంటుంది. ఇది రోగనిరోధక శక్తిని పెంచడంలో సహాయపడుతుంది. జలుబు, ఫ్లూ వంటి ఇన్ఫెక్షన్ల నుంచి కాపాడటంలో సహాయపడుతుంది.

పనీర్ విటమిన్ బి12 కూడా ఉంటుంది. ఇది మెదడు ఆరోగ్యానికి సహాయపడుతుంది. అలాగే నాడీ వ్యవస్థ పనితీరు సక్రమంగా నిర్వహిస్తుంది. ఒత్తిడి, ఆందోళనను తగ్గించి, మానసిక ఆరోగ్యాన్ని మెరుగుపరుస్తుంది.

# బెడ్ మీద నుంచే ఆఫీసు పనులు చేస్తున్నారా?

కరోనా వైరస్ ప్రభావంతో వర్క్ ఫ్రమ్ హోమ్స్ అనేవి ఎక్కువయ్యాయి. వర్క్ ఫ్రమ్ హోమ్ వచ్చాక చాలా మంది ఇళ్ల నుంచే పని చేయడాన్ని ఇష్ట పడుతున్నారు. ఆఫీసులో అయితే సపరేట్‌గా కాబిన్ ఉంటుంది. కానీ ఎక్కువ మంది మంచం పై నుంచి వర్క్ చేస్తున్నారు. మంచి మీద నుంచి చేయడం సౌకర్య వంతంగా ఉన్నా కూడా దీంతో ఎన్నో అనారోగ్య సమస్యలు వచ్చే అవకాశాలు ఉన్నాయని చెబుతున్నారు నిపుణులు. ముఖ్యంగా కళ్ల సమస్యలు, మానసిక ఆరోగ్యంపై ప్రభావం పడే అవకాశాలు ఉన్నాయని చెబుతున్నారు. బెడ్ మీద నుంచి చేసేవారు ఆరోగ్యం పట్ల జాగ్రత్తలు తీసుకోవాలని సూచిస్తున్నారు. మంచం మీద నుంచి వర్క్ చేస్తే ఎలాంటి సమస్యలు తలెత్తుతాయో ఇప్పుడు తెలుసుకుందాం.



**సౌకర్యవంతంగా ఉండకపోవడం:** బెడ్ మీద నుంచి వర్క్ చేస్తూంటారు కానీ సౌకర్యవంతంగా ఉందా? లేదా? అన్న విషయాన్ని గమనించరు. బెడ్ మీద ఉండి వర్క్ చేయాలంటే మెడ, నడుము భాగాలు వంచాల్సి ఉంటుంది. గంటలు గంటలు అలా ఉండి పనిచేయాలంటే చాలా కష్టం. దీని వల్ల నడుము నొప్పి, మెడ పట్టేయడం, తల నొప్పి వంటివి వస్తూంటాయి.

**కళ్ల సమస్యలు:** మంచ మీద నుంచి చేయడం వల్ల కళ్లు దగ్గరగా పెట్టి చూడాల్సి వస్తుంది. కళ్లపై ఒత్తిడి కూడా పెరుగుతుంది. దీంతో కళ్ల సమస్యలు వచ్చే అవకాశాలు ఎక్కువగా ఉంటాయి.

**మానసిక ఆరోగ్యంపై ప్రభావం చూపిస్తుంది:** మంచం మీద నుంచి పని చేయడం వల్ల వ్యక్తిగత జీవితంపై ప్రభావం పడే అవకాశం ఉంది. ఎక్కువ సేపు పని మీద దృష్టి పెట్టడం వల్ల ఒత్తిడి పెరుగుతుంది. దీంతో శరీరానికి కావాల్సినంత రెస్ట్ దొరకదు. కాబట్టి మానసిక ఆరోగ్యంపై ఎఫెక్ట్ పడే అవకాశాలు ఉన్నాయి.

**ఏకాగ్రత ఉండదు:** వర్క్ చేయడానికి సపరేటుగా స్పేస్ అంటూ ఉండాలి. బెడ్ మీద నుంచి వర్క్ చేయాలంటే ఏకాగ్రత నశిస్తుంది. ఇది కాస్త బద్ధకంగా మార్చేందుకు కారణం అవుతుంది. దీంతో వర్క్ లేట్ అయ్యే అవకాశాలు ఉన్నాయి. అంతే కాకుండా పని మధ్యలో నిద్రపోయే అవకాశాలు ఉన్నాయి.

## జిడ్డు చర్మాన్ని క్లియర్ చేయడానికి ఈఫేస్ మాస్క్‌లను ట్రై చేయండి!




జిడ్డు చర్మం అనేది ప్రపంచవ్యాప్తంగా ప్రజలలో ఉన్న ఒక సాధారణ చర్మ సమస్య. ఇది సేబాషియస్ గ్రంధుల అతి చురుకుదనం వల్ల వస్తుంది. చర్మంలో సెబమ్ అనేది నూనె అధిక ఉత్పత్తికి దారితీస్తుంది. ఫలితంగా, ఈ రకమైన చర్మం తరచుగా మొటిమలు మరియు మచ్చలు వంటి వివిధ చర్మ సమస్యలకు కారణం అవుతుంది. జిడ్డు చర్మంకి కారణాలు జీవనశైలి అలవాట్లు, పర్యావరణ కారకాలు వంటి అనేక కారణాల వల్ల సంభవించవచ్చు. ఇవి కాకుండా, ఇతర కారణాలు కూడా చర్మంలో అధిక సెబమ్ ఉత్పత్తిని ప్రేరేపిస్తాయి, ఇది చర్మం మెరుస్తూ మరియు జిడ్డుగా మారేలా చేస్తుంది.

జిడ్డు చర్మం కలిగి ఉండటం, నలుగురిలో తిరగడానికి ఒక సవాలుగా ఉంటుంది. జిడ్డుగల చర్మానికి కొంచెం అధనపు సంరక్షణ అవసరం. వాతావరణ మార్పుతో, మన చర్మం అవసరం మారుతూ ఉంటుంది. దాని అనుగుణంగా కూడా చర్మంలో మార్పులు వస్తుంటాయి. చర్మంలో జిడ్డును శాశ్వతంగా నివారించడానికి అనేక సహజ చర్మ ఉత్పత్తులు ఉన్నాయి. అయితే మనం ఇంట్లోనే స్వయంగా తయారుచేసుకోగల మరియు ఎఫెక్టివ్ రిజల్ట్ ను ఇచ్చే ఫేస్ మాస్క్ లు ఉన్నాయి.

**జెలటిన్ మరియు నిమ్మ రసం :** జిడ్డుగల చర్మం కోసం ఉత్తమమైన ఫేస్ ప్యాక్‌లో నిమ్మరసం ఉండాలి, ఎందుకంటే ఇది విటమిన్ సి యొక్క పవర్‌హౌస్ మరియు మచ్చలను పోగొట్టేటప్పుడు మురికి, నూనె మరియు చనిపోయిన చర్మ కణాలను తొలగిస్తుంది. జిలాటిన్ పౌడర్ మాస్క్‌ని కలిపి ఉంచుతుంది మరియు పై తొక్కగా అద్భుతాలు చేస్తుంది. ఇందులో కొల్లాజెన్ కూడా పుష్కలంగా ఉంటుంది, ఇది చర్మ స్థితిస్థాపకతను మెరుగుపరుస్తుంది మరియు చర్మాన్ని దృఢంగా మరియు యవ్వనంగా కనిపించేలా చేస్తుంది.

**ఎలా ఉపయోగించాలి:** ఒక కప్పు వెచ్చని నీటిలో ఒక టేబుల్ స్పూన్ జెలటిన్ పౌడర్ కలపండి. దీన్ని బాగా కలపాలి మరియు తాజాగా పిండిన నిమ్మరసం యొక్క మూడింట ఒక వంతు కప్పు వేసి కలపాలి. మీ T-జోన్‌కు మిశ్రమాన్ని వర్తించండి మరియు కడిగే ముందు కనీసం 15 నిమిషాలు ఆరనివ్వండి. ఇలా వారానికి రెండు సార్లు రిపీట్ చేయండి.

**గుడ్డు తెలుపు మాస్క్:** గుడ్డులోని తెల్లసొన చర్మం నుండి లోతుగా స్థిరపడిన బ్లాక్‌హెడ్స్‌ను తొలగించడమే కాకుండా రంధ్రాలను బిగుతుగా మారుస్తుంది. ఇది మృత చర్మ కణాలను తొలగించి, చర్మాన్ని కాంతివంతంగా మార్చే అద్భుతమైన పదార్థం.

**ఎలా ఉపయోగించాలి:** గుడ్డులోని తెల్లసొనను నురుగుతో కూడిన పేస్ట్‌గా గిలకొట్టండి. కొన్ని చుక్కల నిమ్మరసం వేసి మళ్లీ కలపాలి. ఇప్పుడు ఒక టిష్యూ పేపర్‌ని పట్టుకుని మీ చర్మంపై ఉంచండి. ఫేషియల్ బ్రష్ సహాయంతో ఈ మిశ్రమాన్ని కణజాలంపై అప్లై చేసి, చర్మానికి పూర్తిగా అప్లై చేయాలి. కనుబొమ్మలు మరియు కళ్ల చుట్టూ దూరంగా ఉంచండి. దీన్ని 15 నిమిషాలు ఆరనివ్వండి. మీ చర్మం బిగుతుగా అనిపించినప్పుడు, టిష్యూ పేపర్‌లను తీసివేయండి. బ్లాక్ హెడ్స్, అదనపు నూనె మరియు మురికి దానితో పాటు వచ్చేస్తాయి. చల్లటి నీటితో కడిగి మాయిశ్చరైజ్ చేయండి. వారానికి ఒకసారి దీన్ని పునరావృతం చేయండి.

**పసుపు మరియు చందనం మాస్క్:** గంధపు పొడి చర్మాన్ని శుభ్రపరుస్తుంది మరియు పసుపులో యాంటీ బాక్టీరియల్ లక్షణాలు ఉన్నాయి, ఇవి బ్యాక్టీరియాను తొలగించడంలో సహాయపడతాయి మరియు మొటిమలను తగ్గించడంలో సహాయ పడతాయి మరియు జిడ్డుగల చర్మం మరియు మొటిమలకు ఇది మంచి ఫేస్ ప్యాక్.

**ఎలా ఉపయోగించాలి:** జిడ్డు చర్మం కోసం ఈ పసుపు ఫేస్ ప్యాక్ చేయడానికి, ఒక చిన్న గిన్నెలో ఒక టీస్పూన్ గంధపు పొడి మరియు అర టీస్పూన్ పసుపు పొడిని కలపండి. తర్వాత, రెండు టేబుల్ స్పూన్ల సాదా పెరుగు వేసి మెత్తని పేస్ట్‌లా వేయండి. మీ ముఖాన్ని కడుక్కోండి, పొడిగా ఉంచండి మరియు మాస్క్‌ను సున్నితంగా వర్తించండి. సుమారు అరగంట పాటు అలాగే ఉంచి వృత్తాకార కదలికలో స్క్రబ్ చేయండి. తర్వాత గోరువెచ్చని నీటితో కడగాలి. మీ ముఖాన్ని సరిగ్గా శుభ్రం చేసి, చర్మాన్ని హైడ్రేట్ చేయడానికి మాయిశ్చరైజర్‌ని చేయండి.

**చార్కోల్ ఫేస్ మాస్క్:** చార్‌కోల్ పీల్-ఆఫ్ మాస్క్‌లు గత కొంతకాలంగా ట్రెండ్ లో ఉంది. యాక్టివేటెడ్ చార్‌కోల్ అనేది డిటాక్సిఫైయింగ్ ఏజెంట్, ఇది రంధ్రాలను అన్‌లాగ్ చేయడంలో సహాయపడుతుంది మరియు చర్మాన్ని మృదువుగా మరియు మచ్చలేనిదిగా చేస్తుంది. ఇది లోతుగా పాతుకుపోయిన బ్లాక్‌హెడ్స్ మరియు వైట్‌హెడ్స్‌ను తొలగిస్తుంది మరియు మీ ముఖం నుండి అదనపు నూనెను జాప్ చేయడంలో కూడా సహాయపడుతుంది. జిడ్డు చర్మం కోసం ఈ ఉత్తమ ఫేస్ ప్యాక్ మీకు తక్షణమే శుభ్రమైన, మెరిసే చర్మాన్ని ఇస్తుంది.

**ఎలా ఉపయోగించాలి:** ఇంట్లో బొగ్గు పీల్-ఆఫ్ మాస్క్ చేయడానికి, ఒక గిన్నెలో ఒక టీస్పూన్ జెలటిన్ పౌడర్ మరియు సగం టేబుల్ స్పూన్ యాక్టివేటెడ్ బొగ్గు పౌడర్ ను కలపండి. కొంచెం గోరువెచ్చని నీళ్ళు వేసి చిక్కని పేస్ట్‌లా చేయండి. టీ ట్రీ ఆయిల్ కొన్ని చుక్కలు వేసి కలపాలి. శుభ్రంగా మరియు పొడిగా ఉన్న ముఖంపై, ఫేస్ బ్రష్ సహాయంతో కళ్ళను మినహాయించే ప్రదేశాలలో మాస్క్‌ను మందపాటి పొరను వర్తించండి. 25 నిమిషాలు పూర్తిగా ఆరనివ్వండి. ముసుగును జాగ్రత్తగా తొలగించండి. మీ ముఖం నుండి ప్రతి చివరి బిట్ మాస్క్‌ను పొందడానికి గోరువెచ్చని నీటిలో ముంచిన మృదువైన గుడ్డతో తుడవండి. మీ ముఖాన్ని కడిగి మాయిశ్చరైజ్ చేయండి.

**బేకింగ్ సోడా మరియు ఆపిల్ సైడర్ వెనిగర్:** బేకింగ్ సోడా డెడ్ స్కిన్ సెల్స్ ను స్క్రబ్ చేస్తుంది మరియు రంధ్రాల లోపల లోతైన మలినాలను తొలగిస్తుంది. ఇది మీ చర్మం యొక్క సహజ pH తటస్తం చేయడంలో సహాయ పడుతుంది అంటే మీ చర్మం తక్కువ నూనెను ఉత్పత్తి చేయడం ప్రారంభిస్తుంది. ఆపిల్ సైడర్ వెనిగర్ చర్మం యొక్క స్థాయిలను సమతుల్యం చేయడంలో సహాయపడుతుంది, అదనపు నూనె ఉత్పత్తిని తగ్గిస్తుంది మరియు మొటిమలను ఎదుర్కోవడానికి యాంటీ బాక్టీరియల్ లక్షణాలను కలిగి ఉంటుంది.

**ఎలా ఉపయోగించాలి:** జిడ్డు చర్మం మరియు మొటిమల కోసం ఈ ఫేస్ ప్యాక్ చేయడానికి, బేకింగ్ సోడా మరియు నీటిని కలపడం ద్వారా పేస్ట్ పొందడం ద్వారా ప్రారంభించండి, దానిని పక్కన పెట్టండి. మీ ముఖాన్ని గోరువెచ్చని నీటితో కడుక్కోండి లేదా మీ రంధ్రాలను తెరవడానికి ఆవిరి చేయండి. బేకింగ్ సోడా పేస్ట్‌ను మీ ముఖానికి అప్లై చేయండి. ఎక్స్‌ఫోలియేట్ చేయడానికి పేస్ట్‌ను చర్మంపై మెత్తగా మసాజ్ చేయండి. ఒక నిమిషం పాటు అలాగే ఉంచి గోరువెచ్చని నీటితో శుభ్రం చేసుకోవాలి. చల్లటి నీటి స్ప్లాష్ చేయండి. చివరగా, మీ చర్మాన్ని దాని సహజ pH తిరిగి తీసుకురావడానికి పలచబరిచిన ఆపిల్ సైడర్ వెనిగర్ (కొన్ని చుక్కల నీటితో) టోనర్‌గా ఉపయోగించండి.

జిడ్డుగల చర్మం కోసం ఓట్ మీల్, ఆలివ్ ఆయిల్ మరియు పెరుగును ఉపయోగించి ఇంట్లో తయారుచేసిన ఫేస్ ప్యాక్‌ను క్లియర్ మరియు మచ్చలేని చర్మాన్ని కలిగి ఉంటుంది. వోట్మీల్ అదనపు నూనెను గ్రహిస్తుంది, సున్నితంగా ఎక్స్‌ఫోలియేట్ చేస్తుంది మరియు మంటను తగ్గిస్తుంది, ఇది జిడ్డుగల మరియు సున్నితమైన చర్మానికి అనువైనదిగా చేస్తుంది. పెరుగులో లాక్టిక్ యాసిడ్ ఉంటుంది, ఇది రంధ్రాలను సున్నితంగా ఎక్స్‌ఫోలియేట్ చేయడానికి మరియు అన్‌లాగ్ చేయడానికి సహాయపడుతుంది, అయితే దాని ప్రోబయోటిక్స్ ఆరోగ్యకరమైన చర్మ అవరోధాన్ని ప్రోత్సహిస్తుంది మరియు జిడ్డును తగ్గిస్తుంది. మురికి మరియుజిడ్డు చర్మాన్ని బాగా క్లియర్ చేయడానికి మీరు నిమ్మరసం యొక్క చుక్కలను జోడించవచ్చు.

**ఎలా ఉపయోగించాలి:** వోట్మీల్ ను మెత్తగా పొడిగా రుబ్బుకోవాలి. రెండు టేబుల్‌స్పూన్ల గ్రౌండ్ వోట్‌మీల్‌ని తీసుకుని, అందులో నాల్గవ కప్పు సాదా పెరుగు, ఒక టేబుల్‌స్పూన్ ఆలివ్ ఆయిల్ మరియు సగం నిమ్మకాయ రసం కలపండి. ఒక నిమిషం పాటు బాగా కలపి పక్కన పెట్టండి. మీ ముఖాన్ని కడుక్కుని పొడిగా ఉంచండి, ఆపై మీ ముఖానికి ఈ మాస్క్ వేయండి. 20 నిమిషాల పాటు అలాగే ఉంచి తేలికపాటి క్లెన్సర్‌తో కడిగేయండి.

**శెనగపిండి మరియు పెరుగు:** శెనగలు ప్రకృతిలో లభించే అత్యుత్తమ ఎక్స్‌ఫోలియేటర్లలో ఒకటి, దీనిని బెసన్ అని కూడా పిలుస్తారు, ఇది చర్మాన్ని తేలికగా ఎక్స్‌ఫోలియేట్ చేయగలదు మరియు ముఖం నుండి మలినాలను, ధూళి మరియు నూనెను తొలగించే సామర్థ్యాన్ని కలిగి ఉంటుంది. జిడ్డు చర్మం కోసం ఈ సహజమైన ఫేస్ ప్యాక్‌ని ఎక్కువగా ఉపయోగించుకోవడానికి మీరు పెరుగును జోడించవచ్చు.

**ఎలా ఉపయోగించాలి:** మందపాటి పేస్ట్‌లా తయారయ్యేలా అన్ని పదార్థాలను బాగా కలపండి, ముఖం మరియు మెడపై సమానంగా వర్తించండి మరియు కనీసం 20 నిమిషాలు అలాగే ఉంచండి. కడిగేటప్పుడు రంధ్రాల లోపల ఏర్పడిన మలినాలను వదిలించుకోవడానికి సున్నితంగా స్క్రబ్ చేయండి.

## పాలలో నెయ్యి కలిపి తాగితే ఈ లాభాలు మీ సొంతం



నెయ్యిలోని బ్యూట్రిక్ యాసిడ్ ఉంటుంది. ఇది జీర్ణక్రియకి చాలా మంచిది. దీంతో పాటు మంచి బ్యాక్టీరియాని వృద్ధి చేస్తుంది. ఇక పాలలో నెయ్యిని కలిపి తాగితే జీర్ణ సమస్యలు దూరమవుతాయి.

**జీవక్రియ :** నెయ్యి మీడియం చైన్ ట్రైగ్లిజరైడ్స్‌కి మూలం. ఇది ఆహారాన్ని సులభంగా జీర్ణం చేసి శక్తిగా మారుస్తుంది. దీంతో ఈ రెండింటిని కలిపి తాగితే జీవక్రియ పెరుగుతుంది.

**శరీర ఉష్ణోగ్రత :** నెయ్యి కలిపిన పాలు తాగితే శక్తి పెరుగుతుంది. ఇది శరీరాన్ని కాంతివంతంగా, అందంగా మారుస్తుంది. యవ్వనంగా ఉండేలా చేస్తుంది. మీ ఆరోగ్యాన్ని కాపాడుకోవడానికి ఇది చాలా హెల్ప్ చేస్తుంది. చర్మ ఆరోగ్యాన్ని కాపాడుకోవడంలో హెల్ప్ చేస్తుంది. ఇందులోని ముఖ్య పోషకాలు చర్మానికి తగిన పోషణని అందిస్తాయి. చర్మపు చికాకులని తగ్గిస్తాయి. ఛాయని మెరుగ్గా చేస్తాయి.

**మంచి నిద్ర :** పడుకునే ముందు గోరువెచ్చని పాలు, నెయ్యితో లిపి తాగితే నిద్ర బాగా పడుతుంది. పాలలో ట్రిప్టోఫాన్ ఉంటుంది. ఇది రెస్ట్ తీసుకునేలా చేస్తుంది. దీంతో నిద్రపోతారు.

**శరీర బరువు :** రోజూ మన ఆహారంలో నెయ్యిని మితంగా చేర్చుకోవడం వల్ల బరువు తగ్గుతుంది. నెయ్యి తీసుకోవడం వల్ల కేలరీలు తీసుకోవడం తగ్గుతుంది. దీంతో బరువు తగ్గుతారు.

**మెరిసే చర్మానికి :** దీనిని తీసుకోవడం వల్ల ఆరోగ్యానికి మాత్రమే కాదు. అందానికి కూడా లాభాలున్నాయి. గోరువెచ్చని పాలలో నెయ్యి కలిపి తాగితే చర్మం మెరుగ్గా మారుతుంది. నెయ్యిలో ఎ, డి, ఇ, కె వంటి కరిగే విటమిన్స్ ఉన్నాయి. ఇవి చర్మ ఆరోగ్యానికి చాలా మంచిది.

**కీళ్ళనొప్పులు :** నెయ్యిలో ఒమేగా 3 ఫ్యాటీ యాసిడ్స్, కంజుగేటెడ్ లినోలెయిక్ యాసిడ్స్ వంటి శోథ నిరోధక సమ్మేళనాలు ఉన్నాయి. పాలలో నెయ్యిని కలిపి తాగితే మంట తగ్గుతుంది. కీళ్ళనొప్పులు తగ్గుతాయి.

**ఒత్తిడి దూరం :** ఈ పాలని తాగితే మరో ముఖ్య ప్రయోజనం ఏంటంటే మానసిక ఒత్తిడి తగ్గడం. మీ మనసుని ప్రశాంతంగా ఉంచేందుకు, ఆందోళనని దూరం చేయడానికి హెల్ప్ చేస్తుంది.

## వాటర్ బాటిల్స్ క్యాప్ కలర్‌ని బట్టి నీటి క్వాలిటీ మారుతుందా



శరీరానికి నీరు చాలా అవసరం. ఆరోగ్యం, చర్మం, జుట్టు ఇలా అన్నీ ఆరోగ్యానికి చాలా మంచిది. డీహైడ్రేషన్ కారణంగా ఎన్నో సమస్యలు వస్తాయి. అందులో కిడ్నీలు దెబ్బతినడం కూడా ఉంది. అందుకోసమే నీటిని తగినంత నీరు తీసుకోవడం మంచిది.

**వాటర్ బాటిల్స్ :** బయటికి వెళ్ళినప్పుడు, మరికొన్నిసార్లు మనం వాటర్ బాటిల్స్‌లో నీటిని కొనుక్కుని తాగుతాం. ఇవి ఎన్నో బ్రాండ్స్‌లో మనకి దొరుకుతాయి. అయితే. వీటిన్నిలో మనం చూడాల్సింది. ఈ నీరు మంచిది. లేదంటే, ఇలాంటి నీరు తాగడం వల్ల టైఫాయిడ్, కలరా వంటి సమస్యలొస్తాయి.

**బాటిల్ క్యాప్ కలర్ :** మీరు బాటిల్ నీరు తాగాలనుకున్నప్పుడు ఆ బాటిల్ క్యాప్ రంగుని చూసి ఆ నీరు మాత్రమే తాగాలని నేడు సోషల్ మీడియాలో ప్రచారం జరుగుతుంది. మరో రకంగా చెప్పాలంటే, డిఫరెంట్ కలర్స్ ఉన్న క్యాప్ బాటిల్స్ డిఫరెంట్ లక్షణాలను కలిగి ఉంటుంది.

**వైట్ క్యాప్ :** తెల్లని మూతలతో ఉన్న బాటిల్ నీరు ఎక్కువగా శుద్ధి చేస్తారు. నీలిరంగు క్యాప్స్ ఉన్న బాటిల్స్‌ని మనం మనకి మూలాధారమైన నదులు, ఇతర వనరుల నుంచి తీసిన నీరు. ఆకుపచ్చ క్యాప్స్ ఉంటే అవి ఫ్లేవర్డ్ అంటే పుదీనా, నిమ్మరసం, ఎరుపు క్యాప్స్ ఉంటే కార్బోనేటెడ్ నీరు, పసుపు క్యాప్స్ ఉంటే విటమిన్స్ వాటర్, బ్లాక్ కలర్ ఉంటే ఆల్కలీన్ వాటర్, అదే విధంగా, పింక్ క్యాప్ బ్రెస్ట్ క్యాన్సర్ కోసం అవగాహన కల్పించేందుకు తయారు చేసినట్లుగా చెబుతున్నారు. దీనిపై ఇంకా చర్చలు జరుగుతూనే ఉన్నాయి.

**నిజానికి :** నిజానికీ, వాటర్ బాటిల్‌లోని నీటి క్వాలిటీ, ఆ క్యాప్ రంగుకి ఏమాత్రం సంబంధం లేదని అర్థం. ప్రపంచంలో ఎక్కడా డ్యామ్‌లకి నీటి నాణ్యతకి పరస్పర సంబంధం లేదు. దీనికి అతి పెద్ద ఎగ్జాంపుల్ కూల్ డ్రింక్స్ కలర్. అంతేకాదు, మనం ఇంట్లో కొనే కొన్ని క్లీనింగ్ లోషన్స్ క్యాప్ రంగు కూడా డిఫరెంట్ కలర్స్‌లో ఉంటుంది. కాబట్టి, ఆ క్యాప్ కలర్స్, నీటి నాణ్యతకి ఎలాంటి సంబంధం లేదని చెప్పొచ్చు.

## Hospitals in Visakhapatnam (Vizag)

**Hospital & Address with Phone Numbers**

**King George Hospital:**
Maharanipeta, Visakhapatnam – 530002, Tel: 0891-2564893

**Govt. Victoria Hospital:**
Chengalarao peta, Visakhapatnam. Tel: 0891-2562637

**Apollo Hospitals:**
Waltair Main Road Ram Nagar, Visakhapatnam – 530002. Tel: 0891 272 7272

**Abhaya Hospital:**
KGH Down, Visakhapatnam -2. Tel: 0891-2703444, 2703555

**A N Beach Hospital:**
#15-9-13/24, Krishna Nagar Maharanipeta, Visakhapatnam – 530002.
Tel: 0891 326 8080, 0891 326 3339, 9849447777

**Anupama Surgical & Children Hospital:**
Dwaraka Nagar 3rd Lane, Visakhapatnam – 530016. Tel: 0891-666 2122, 274 8811, 9848193004

**Aditya Multicare Hospital:**
#18-1-33, Opp: KGH Gate, Maharanipeta, Visakhapatnam – 530002.
Tel: 0891-256 6664, 9542220555, 9949877717

**Apoorva Hospital:**
#50-17-62, Rajendra Nagar, Seethammapeta, Visakhapatnam.
Tel: 0891-2747436, 2701258

**Bharathi Hospital:**
#14-24-1, Maharanipeta, Visakhapatnam – 530002. Tel: 0891 252 6500, 7093772862

**CARE Hospitals:**
Ramnagar Main road, Visakhapatnam – 530002. Tel: 0891 304 1444

**Manipal Hospital Vishakhapatnam:**
#15-2-8 / A, Near Century Club Maharanipeta, Visakhapatnam – 530002.

**OMNI RK Super Specialty Hospital:**
Opp: Lions Club, Waltair Main Road, Ram Nagar, Visakhapatnam – 530002.
Tel: 0891 308 0300

**Padmasri Hospital:**
#49-48-16 / 5, NH- 5, Akkayyapalem, Visakhapatnam – 530016.
Tel: 0891 273 4747, 656 4747

**Seven Hills Hospital:**
Rockdale Layout, Waltair Main Road, Visakhapatnam – 530002.
Tel: 0891 667 7777, 9393110402

**Samudra Hospitals:**
Andhra Bank, KGH Down, Maharanipeta, Visakhapatnam – 530002.
Tel: 0891-253 3955, 9492533955, 9848133660

**Sraddha Hospital:**
#14-37-45, Near Collector Office Jn., Maharanipeta, Visakhapatnam – 530002.
Tel: 0891-279 7878, 271 6868

**Suraksha Health Park :**
#38-40-42 / 2, 104, Main Road, Marripalem, Visakhapatnam – 530018.
Tel: 0891 664 6666, 669 7777, 9295062622, 9295062636

**Vizag Hospital & Cancer Research Centre:**
MVP Sector- 7, P. No: 1, Visakhapatnam – 530017.
Tel: 0891 255 1811, 255 3212

**Kala Hospitals :**
Beside BVK Degree College Lane, Dwaraka Nagar, Visakhapatnam – 530016.
Tel: 0891 276 4748, 9849123546

**Kanaka Durga Nursing Home:**
#15-6-10A, Near Zillaparishaid, Visakhapatnam -2. Tel: 0891- 5567201, 2569865, 2566932

**Sagara Durga Hospital:**
#15-13-6, Krishna Nagar, Maharanipeta, Visakhapatnam – 530002.
Tel: 0891-252 6833

**Dr. Mangamma Hospital :**
#17-1-17, Opp: KGH Gate, Maharanipeta, Visakhapatnam – 530002.
Tel: 0891-272 0077, 0891-272 0088, 8019131694

**Indus Hospitals :**
KGH down, Maharanipeta, Visakhapatnam – 530002.
Tel: 0891 250 8881, 9848724365, 9948724365

**Mahatma Gandhi Cancer Hospital and Research :**
MVP Colony , Visakhapatnam – 530017.
Tel: 0891 287 8787

**Queens NRI Hospital :**
#50-53-14, Near Gurudwar Rd, Seethammadhara, Visakhapatnam – 530013.
Tel: 0891-282 7777

**Lazarus Hospitals :**
Waltair Main Rd, Opp: Vasan Eye Care, Ram Nagar, Visakhapatnam – 530002
Tel: 0891-2780780, 0891-278 4784

**Icon Krishi Hospitals:**
Near Bharat Heavy Plate & Vessels Ltd. Sheela Nagar, Visakhapatnam – 530012.
Tel: 8885542944, 8885542955, 8885542977

**MGR Hospitals:**
#8-4-32, Doctor's Colony Pedawaltair, Visakhapatnam – 530017.
Tel: 0891 275 5908, 9573247590

**R K Hospital:**
#26-16-7, Gajuwaka, Visakhapatnam – 530026. Tel: 9348423777

**Vivekananda Hospital:**
# 49-9-24 Akkayyapalem, Visakhapatnam – 530016. Tel: 0891 274 8353,
0891-275 0654

**Nikitha Hospital:**
Seethammadhara Junction, Visakhapatnam – 530013. Tel: 0891-250 1501,
271 9797, 271 9696

**Vaishnavi Hospital:**
2nd Lane, Collectorate, Maharanipeta, Visakhapatnam – 530002.
Tel: 0891 252 6896, 395 4185, 9848191332

**Lata Hospitals :**
Gajuwaka, Visakhapatnam – 530026.
Tel: 0891-251 1351

Subham Prema Hospital:
#9-1-227, Opp: Ramatalkies Cinema Hall Jn., Visakhapatnam – 530003.
Tel: 0891-666 6655

**Pallavi Hospital:**
Maharanipeta, Visakhapatnam. Tel: 0891-2567735, 2567736

# విశాఖ రెస్టారెంట్‌లు

1. విండీస్ ఫ్యామిలీ రెస్టారెంట్, బీచ్ రోడ్డు
9848113366, 8985113366
2. హోటల్ న్యూ అనుపమ గ్రాండ్, మిథిలాపురి కాలనీ
9701874255, 9491400500
3. రెడ్ స్పైస్.. ది ఫుడ్ హౌస్
9849700112
4. సన్‌రైస్ రెస్టారెంట్, రుషికొండ
7674888978, 8374298989
5. అతిథి ఇన్, న్యూ రేసపువానిపాలెం
0891 2727567
6. బెస్ట్ వెస్ట్రన్, గాజువాక
929500521
7. దసపల్లా ఎగ్జిక్యూటివ్ కోర్టు, వాల్తేరు మెయిన్ రోడ్డు
0891 2717300 - 305
8. అమరావతి హోటల్స్ & రిసార్ట్స్ డాబాగార్డెన్స్
98667 96491
9. ఫార్చ్యూన్ ఇన్ శ్రీకన్య, ద్వారకానగర్
0891 6688444
10. శ్రీ సాయిరాం పార్లర్, ద్వారకానగర్
0891 9763173
11. వాసన్ పోలి, సర్క్యూట్ హౌస్ ఎదురుగా
88859 79799
12. హోటల్ ఆల్ఫా, జగదాంబ
0891 2761818
13. హోటల్ దసపల్లా, జగదాంబ జంక్షన్
0891 2564825
14. హోటల్ గ్రీన్ పార్కు, వాల్తేరు మెయిన్ రోడ్డు
0891 2564444
15. హోటల్ కృష్ణ టవర్స్, రైల్వే న్యూకాలనీ
93955 54158
16. హోటల్ మేఘాలయ, ఆశీలమెట్ట
0891 2755141
17. ఆరెంజ్ హోటల్, సరస్వతి పార్కు జంక్షన్
0891 2515151
18. క్వాలిటీ ఇన్ బెజ్ కృష్ణ, ద్వారకానగర్
0891 6662666
19. రాయల్ పోర్టు హోటల్, ఆశీలమెట్ట
0891 6622888
20. సరోవర్ హోటల్, ద్వారకానగర్
0891 2755995
21. హోటల్ బెజ్ కృష్ణ, ద్వారకానగర్
0891 6668666

# తెలంగాణ నుంచి ఏపీలోకి ఎంటరయిన కారు

## పోలీసులు చెక్ చేయగా కళ్లు జిగేల్



ఎలక్షన్స్ అయిపోయాయ్ కదా పోలీసులు తనిఖీలు ఉండవ్ కదా అని భ్రమపడుతున్నారు కొందరు. ఈ క్రమంలోనే అక్రమ మార్గాల్లో బంగారం రవాణాకి యత్నించి అడ్డంగా బుక్కవుతున్నారు. ఆంధ్రప్రదేశ్‌లో రెండు వేర్వేరు చోట్ల అక్రమంగా తరలిస్తున్న గోల్డ్‌ను పోలీసులు సీజ్ చేశారు. శ్రీపొట్టిశ్రీరాములు నెల్లూరు జిల్లా కావలి, ప్రకాశం జిల్లా టంగుటూరులో బంగరం అక్రమ రవాణాను పోలీసులు అడ్డుకున్నారు.

కావలి సమీపంలోని గౌరవరం టోల్‌ప్లాజా వద్ద పోలీసులు చెకింగ్ పాయింట్ ఏర్పాటు చేసి తనిఖీలు చేపట్టారు. తెలంగాణలోని మిర్యాలగూడ నుంచి చెన్నై వైపు వెళ్తున్న ఓ కారు అటుగా వచ్చింది. అందులోని వ్యక్తులు టెన్షన్ పడుతూ ఉండటంతో తనిఖీలు చేయగా 1497 గ్రాముల బంగారంతో పాటు రూ.1.61కోట్ల క్యాష్ బయటపడింది. సరైన పత్రాలు లేకపోవడంతో.. వారిని అదుపులోకి తీసుకుని విచారిస్తున్నట్లు కావలి రూరల్ సీఐ కావేటి శ్రీనివాస్ తెలిపారు.

మరో ఘటనలో ప్రకాశం జిల్లాలో అక్రమంగా కారులో తరలిస్తున్న బంగారాన్ని పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. 16వ నంబరు నేషనల్ హైవేపై టంగుటూరు టోల్‌ప్లాజా వద్ద వాహన తనిఖీలు నిర్వహించారు. ఈ క్రమంలో ఎలాంటి డ్యాక్యుమెంట్స్, అనుమతులు లేకుండా లేకుండా చెన్నై ఎయిర్‌పోర్టు నుంచి కారులో తరలిస్తున్న సుమారు 1200 గ్రాముల బంగారాన్ని గుర్తించారు. ఆ గోల్డ్ స్వాధీనం చేసుకుని ఓ వ్యక్తితో పాటు మహిళను టంగుటూరు పోలీసుస్టేషన్‌కు తరలించి విచారిస్తున్నారు.

# పుణె కారు ఘటనలో కొత్త ట్విస్టు... సినిమా స్క్రిప్ట్ దిగదుడుపే!?



మహారాష్ట్రలోని పుణెలో టీనేజర్ కారు ర్యాష్ డ్రైవింగ్ కారణంగా ఇద్దరు టెకీలు మృతి చెందిన కేసులో రకరకాల ట్విస్ట్‌లు చోటు చేసుకుంటున్న సంగతి తెలిసిందే. సినిమా స్క్రిప్ట్ స్థాయిలో ట్విస్ట్‌లు చోటు చేసుకుంటున్నాయనే కామెంట్లూ వినిపిస్తున్నాయి. నిందితుడి స్థానంలో డ్రైవర్‌ని ఏర్పాటు చేసే ప్రయత్నం నుంచి బ్లడ్ శాంపుల్స్ రిపోర్ట్ మార్చడం వరకూ పలు ట్విస్ట్‌లు చోటు చేసుకున్నాయి.

అవును పుణెలో టీనేజర్ కారు ర్యాష్ డ్రైవింగ్ కారణంగా ఇద్దరు టెకీలు మృతి చెందిన కేసులో పలు ట్విస్టులు, మరెన్నో జలక్కులు తెరపైకి వస్తున్న సంగతి తెలిసిందే. ఇందులో భాగంగా ఈ ప్రమాదం జరిగిన సమయంలో డ్రైవింగ్ చేస్తున్నది ఆ మైనర్ కాదని తమ ఫ్యామిలి డ్రైవర్ అని తప్పుదోవ పట్టించే విషయం తరపైకి రావడం ఇందులో ప్రధాన నిందితుడి తాతను అరెస్ట్ చేయడం తెలిసిందే.

ఈ సమయంలో నిందితుడి బ్లడ్ శాంపుల్స్ ప్లేస్‌లో మరొకరి బ్లడ్ శాంపుల్స్‌ని పరీక్షకు పంపారనే విషయం తెరపైకి వచ్చింది. ప్రధాన నిందితుడైన మైనర్ బ్లడ్ టెస్ట్ నివేదికను వైద్యులు మార్చేసినట్లు ఇదివరకు వెల్లడైన సంగతి తెలిసిందే. అయితే ఆ బ్లడ్‌ను తన తల్లి బ్లడ్ శాంపుల్స్‌తో మార్చివేసినట్లు పోలీసులు వర్గాలు వెల్లడించాయి.

ఈ విషయంలో డాక్టర్ శ్రీహరి హల్నోర్ కీలక పాత్ర పోషించినట్లు చెబుతున్నారు. దీంతో ఆరోపణలు ఎదుర్కొంటున్న అతనిపై వేటుపడింది. సాసూన్ జనరల్ ఆస్పత్రి అతడిని విధుల నుంచి తొలగించింది. ఇదే సమయంలో అతడిని సర్వీసు నుంచి పూర్తిగా డిస్మిస్ చేసినట్లు డైరెక్టరేట్ ఆఫ్ మెడికల్ ఎడ్యుకేషన్ అండ్ రీసెర్చ్ ఆఫ్ మహారాష్ట్ర ప్రకటించింది.

ఇప్పటికే ఈ కేసులో ఉన్న ఫొరెన్సిక్ విభాగం అధిపతి డాక్టర్ తావ్డే పైనా సస్పెన్షన్ వేటు వేసిన సంగతి తెలిసిందే. శ్రీహరి హల్నోర్, తావ్డేతో పాటు ఒక గుమస్తాను కూడా పోలీసులు అదుపులోకి తీసుకున్నారని తెలుస్తుంది. బ్లడ్ టెస్ట్ జరిగిన సమయంలో నిందితుడి తల్లి ఆసుపత్రిలో ఉన్నట్లు పోలీసు వర్గాలు వెల్లడించాయి. ప్రస్తుతం ఆమెకోసం గాలిస్తున్నారు.

# పోలీస్‌స్టేషన్‌పై ఇండియన్ ఆర్మీ దాడి-16 మందిపై కేసు నమోదు

శ్రీనగర్: పోలీస్‌స్టేషన్‌పై ఇండియన్ ఆర్మీ సిబ్బంది దాడి చేయడంతో స్టేషన్ హౌస్ ఆఫీసర్ (ఎస్‌హెచ్‌వో)తోపాటు ఐదుగురు పోలీసులకు గాయాలయ్యాయి. ఈ ఘటన జమ్ముకశ్మీర్‌లోని కుప్వారా జిల్లాలో చోటుచేసుకుంది. దీంతో సంబంధమున్న 16 మంది ఆర్మీ సిబ్బందిపైనా కేసు నమోదైంది. వీరిలో లెఫ్టినెంట్ కల్నల్ స్థాయి అధికారులు ముగ్గురు ఉన్నారు. మంగళవారం జరిగిన ఈ ఘటన ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. దీనికి సంబంధించిన వీడియోలు సామాజిక మాధ్యమాల్లో వైరల్‌గా మారాయి.

ఎఫ్ఐఆర్‌లో పేర్కొన్న వివరాల ప్రకారం.. ఓ కేసు దర్యాప్తులో భాగంగా బాత్పొరా గ్రామంలో నివసిస్తున్న సైనికుడి ఇంట్లో పోలీసులు సోదాలు నిర్వహించారు.

దీనిపై ఆగ్రహించిన సైనికాధికారులు తమ సిబ్బందితో కలిసి అదేరోజు రాత్రి 9.30 సమయంలో పోలీస్‌స్టేషన్‌కు వెళ్లి గలాటా సృష్టించారు. అక్కడున్న సిబ్బందిపై భౌతిక దాడికి దిగారు. పోలీసు ఉన్నతాధికారుల ఫిర్యాదు మేరకు ఆర్మీ సిబ్బందిపై పోలీసులు కేసు నమోదు చేశారు. మరోవైపు పోలీసులు, ఆర్మీ మధ్య ఎలాంటి భౌతిక దాడి జరగలేదని రక్షణశాఖ అధికార ప్రతినిధి మీడియాకు వెల్లడించారు. స్థానిక ఆర్మీ యూనిట్‌కు, పోలీసులకు మధ్య కార్యాచరణ పరమైన విభేదాలు తలెత్తిన మాట వాస్తవమేనని, వాటిని సామరస్యంగా పరిష్కరించుకున్నామని తెలిపారు.

# పట్టణంలో లార్వా నిరోధక రసాయనాల పిచికారి



పార్వతీపురం, (విశాఖ సమాచారమ్): పట్టణంలో నిర్వహిస్తున్న పారిశుధ్య స్పెషల్ డ్రైవ్ ను జిల్లా మలేరియా అధికారి(డిఎంఓ) డాక్టర్ టి. జగన్ మోహనరావు మరియు మున్సిపల్ కమిషనర్ కె. శ్రీనివాసరావు పర్యవేక్షణ చేశారు. జగన్నాధపురంలో 29, 30 వార్డులలో గురువారం చేపట్టిన కాలువల్లో పూడిక తీత, దోమల లార్వా నివారణ పిచికారీ (ఏఎల్ఓ) కార్యకలాపాలను స్వయంగా పరిశీలించారు. దోమల లార్వా వృద్ధి చెందకుండా, దోమలు వ్యాప్తిని అరికట్టేందుకు లార్వా నిరోధక రసాయనాలను పిచికారి చేయించడం జరిగిందన్నారు. నీరు నిల్వ ఉండకుండా కాలువలలో పూడికలు తీయించడం జరిగిందని, తద్వారా దోమలు ప్రబలకుండా సీజనల్ జ్వరాలు అదుపులో ఉండేందుకు నియంత్రణ చర్యలు చేపడుతున్నామన్నారు. పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవడంలో ప్రజలందరూ భాగస్వాములు కావాలని కోరారు. జిల్లాలో ప్రత్యేక పారిశుధ్య డ్రైవ్‌ను నిర్వహించాలని జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు జిల్లా వ్యాప్తంగా చేపట్టడం జరిగిందని ఆయన చెప్పారు. దోమలపై దండయాత్ర చేసి వ్యాప్తి నివారణ చేస్తామని, మలేరియా, డెంగ్యూ వంటి వ్యాధులకు అవకాశం లేకుండా అన్ని చర్యలు చేపట్టడం జరిగిందని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో ఏఎంఓ సూర్యనారాయణ, శానిటరీ ఇన్స్పెక్టర్ మురళీ, మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

# 10వ తరగతి హిందీ సబ్జెక్టులో 35 మార్కులు-రీకౌంటింగ్ లో 89!

ఏపీ పదో తరగతి పబ్లిక్ పరీక్షల మూల్యాంకనంలో దారుణ ఘటన వెలుగులోకి వచ్చింది. హిందీలో 35 మార్కులు సాధించిన ఓ విద్యార్థికి పునఃమూల్యాంకనంలో ఏకంగా 89 రావడం కలకలం రేపింది. చిత్తూరు జిల్లాలో ఈ ఘటన చోటుచేసుకుంది. పూర్తి వివరాల్లోకి వెళితే, జిల్లాకు చెందిన ఉర్జిత్ అనే విద్యార్థికి తెలుగులో 95, ఇంగ్లిష్‌లో 98, సైన్స్ లో 90, సోషల్ లో 85, హిందీలో 35 మార్కులు వచ్చాయి.

హిందీలో మరీ తక్కువ మార్కులు రావడంతో షాకైన విద్యార్థి తల్లిదండ్రులు ఆ సబ్జెక్టుకు పునఃమూల్యాంకనానికి దరఖాస్తు చేసుకున్నారు. తాజాగా విద్యార్థికి జవాబు పత్రం, మార్కుల వివరాలు పోస్టులో వచ్చాయి. హిందీలో విద్యార్థికి 89 మార్కులు వచ్చినట్టు తేలడంతో విద్యార్థి, అతడి తల్లిదండ్రులు కంగుతిన్నారు. ప్రతి విద్యార్థికి ఎంతో ముఖ్యమైన పదో తరగతి పరీక్ష పత్రాల మూల్యాంకనాన్ని ఇలాగేనా చేసేదంటూ విమర్శలు వెల్లువెత్తుతున్నాయి.

# భర్తను రెడ్ హ్యాండెడ్‌గా పట్టుకున్న మాజీ మిస్ వైజాగ్

**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** లైంగిక వాంఛలతో రగిలిపోతున్న తన భర్త అరాచకాలకు ఎందరో అమ్మాయిలు మోసపోతున్నారంటూ విశాఖలో ఆందోళన చేస్తోంది మాజీ మిస్ వైజాగ్ నక్షత్ర. తన భర్త త్రిపురనేని సాయి వెంకట తేజ మరో స్త్రీతో ఉండగా రెడ్ హ్యాండెడ్‌గా పట్టుకుంది. తనకి విడాకులు ఇవ్వకుండా వేరే అమ్మాయిని పెళ్లి చేసుకున్న తేజపై అనేక అరోపణలు చేస్తోంది. అదే సమయంలో తమ విడాకుల వ్యవహారం కోర్టులో ఉందని, ప్రస్తుతం ఉన్న అమ్మాయి ఆడిషన్ కోసం మాత్రమే వచ్చిందని అంటున్నారు భర్త తేజ. ఈ వ్యవహారం ప్రస్తుతం పోలీస్ స్టేషన్‌కు చేరింది. విశాఖ దాసపల్లా హిల్స్‌లోని ఒక అపార్ట్మెంట్ దగ్గరకు చేరుకున్న నక్షత్ర నేరుగా తన భర్త ఉంటున్న ఫ్లాట్‌కు వెళ్ళింది. అక్కడ మరొక అమ్మాయితో తన భర్త ఉండడాన్ని గుర్తించింది. నేరుగా ఆ అమ్మాయిపై దాడికి దిగింది. పోలీసులకు సమాచారం అందడంతో పోలీసులు హుటాహుటిన అక్కడకు



చేరుకున్నారు. దాంతో ఫ్లాట్‌లో ఉన్న అమ్మాయిని పోలీసులు స్టేషన్‌కు తరలించారు.

**ఒక సినిమా షూటింగ్‌లో పరిచయం, ప్రేమ, పెళ్లి..**

నక్షత్ర 2012లో మిస్ వైజాగ్‌గా ఎంపికైంది. ఆ తర్వాత సినిమా ప్రయత్నాలు చేసింది. ఆ సమయంలో అదే సినీ రంగంలో ఉన్న త్రిపురనేని సాయి వెంకట తేజతో పరిచయం ఏర్పడింది. అది కాస్త వివాహానికి దారితీసింది. 2013లో నక్షత్రను సాయి వెంకట తేజకు పెళ్లిచేసుకున్నాడు. వీరికి ఏడేళ్ల పాప కూడా ఉంది. అయితే పెళ్ళైన కొన్నాళ్ళు బాగానే ఉన్న తేజ ఆ తర్వాత తనలోని లైంగిక వాంఛలను బయటకు చెప్పాడు. తాను అందంగా ఉన్నానని చాలా మంది అమ్మాయిలు తనతో శారీరక సంబంధాలను, లైంగిక వాంఛలకు ఇష్టపడతూ ఉన్నారని నేరుగా తనకే చెప్పారని చెప్తోంది భార్య నక్షత్ర. అలా 2020లో గొడవలు పెద్దవై కోర్టు దాకా వెళ్ళింది వీరి వ్యవహారం. విడాకులు రాకుండానే వేరే యువతితో ఉన్నారంటూ ఈరోజు ఆ ఇంటికి వెళ్లి రెడ్ హ్యాండెడ్ గా పట్టించింది నక్షత్ర. దీంతో ఈ వ్యవహారం పెద్ద గొడవకు దారి తీసింది.

ఆ అమ్మాయి ఆడిషన్ కోసమే వచ్చింది.

అయితే తన సతీమణి వచ్చే సరికి నా రెసిడెన్స్ కం ఆఫీస్‌లో ఉన్న యువతి సినిమా ఆడిషన్ కోసమే వచ్చిందని, తమ విడాకుల వ్యవహారం కోర్టులో ఉందని మీడియాకు వివరణ ఇచ్చారు సాయి వెంకట తేజ. తనపై తన భార్య చేస్తున్న ఆరోపణలన్నీ అవాస్తవం అని చెబుతున్నారు.

# ఒడిపోయే వాళ్లు కవ్వింపు చర్యలకు పాల్పడతారు-జనసైనికులు జాగ్రత్తగా ఉండాలి: నాగబాబు

ఏపీలో జూన్ 4న ఎన్నికల కౌంటింగ్ జరగనున్న నేపథ్యంలో, పార్టీ శ్రేణులను ఉద్దేశించి జనసేన పార్టీ ప్రధాన కార్యదర్శి నాగబాబు సందేశం వెలువరించారు. పోలింగ్ సందర్భంగా సమర్థవంతంగా వ్యవహరించిన రాష్ట్రంలోని జనసేన నేతలు, కార్యకర్తలు, వీర మహిళలకు ముఖ్యంగా పిఠాపురం జనసైనికులు, వీరమహిళలకు, కూటమిలో ఉన్న ప్రతి ఒక్క నాయకుడికి, కార్యకర్తలకు ధన్యవాదాలు తెలుపుకుంటున్నానని అన్నారు.

ఇవాళ కూటమి విజయానికి చేరువలో ఉందని, వైసీపీ పరాజయం అంచుల్లో ఉందని నాగబాబు పేర్కొన్నారు. ఎప్పుడైనా ఓ మనిషి ఓటమి పాలవుతున్నట్టు తెలియగానే, వాళ్లలో ఒకరకమైన ఫ్రస్ట్రేషన్ ఉంటుందని, హింసాత్మక చర్యలకు పాల్పడేందుకు సిద్ధమవుతుంటారని అన్నారు.

"ఈ సందర్భంగా జనసైనికులకు, వీర మహిళలకు నా విన్నపం ఏంటంటే మనం ఓట్ల లెక్కింపు సమయంలో సంయమనం పాటించాలి. ప్రభుత్వానికి, ఎన్నికల సంఘానికి, పోలీసులకు సంపూర్ణంగా సహకరిద్దాం. వైసీపీ కవ్వింపు చర్యలకు ప్రతిస్పందించవద్దని మిమ్మల్ని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నాను.

ఎందుకంటే ఏమీ లేని ఆకు ఎగిరెగిరి పడుతుంది... అన్నీ ఉన్న ఆకు అణిగిమణిగి ఉంటుంది అన్నట్టు మనందరం



సైలెంట్ గానే ఉందాం. ప్రజాస్వామ్యానికి వ్యతిరేకంగా మనమేమీ చేయొద్దు. తద్వారా మన ప్రజాస్వామ్య స్ఫూర్తిని నిలబెట్టుకుందాం.

రేపు రాబోతున్నది ఖచ్చితంగా మన కూటమి ప్రభుత్వమే. కాబట్టి, ఓడిపోయే వాళ్ల పాల్పడే కవ్వింపు చర్యలకు, అల్లర్లకు జనసైనికులు, వీర మహిళలు ప్రతిస్పందించవద్దు" అంటూ నాగబాబు విజ్ఞప్తి చేశారు.

# వైజాగ్‌లో జగన్ ప్రమాణస్వీకారమైతే నేనే పోస్టర్లు అంటిస్తా-జనసేన నేత సవాల్!

ఏపీలో సార్వత్రిక ఎన్నికల ఓట్ల లెక్కింపుకు ఏర్పాట్లు సాగుతున్న వేళ రాజకీయ పార్టీల మధ్య ఫలితాలపై మాటల యుద్ధం కూడా మొదలైంది. ఇప్పటికే వైసీపీ నేతలు తాము మరోసారి గెలువబోతున్నామని, సీఎం జగన్ జూన్ 9న వైజాగ్‌లో ప్రమాణస్వీకారం చేస్తున్నారని ప్రచారం చేస్తున్నారు. అలాగే వైజాగ్‌లో జగన్ ప్రమాణస్వీకారం కోసం వచ్చే జనంతో ఇప్పటికే హోటల్స్ బుకింగ్స్ అయిపోయాయని, బస్సు టికెట్లు కూడా బుక్ అయిపోయాయని కూడా ప్రచారం చేస్తున్నారు.

దీనిపై స్పందించిన తిరుపతి జనసేన నేత కిరణ్ రాయల్ వైసీపీ నేతలకు ఓ సవాల్ విసిరారు. వైజాగ్‌లో జూన్ 9న జగన్ ప్రమాణ స్వీకారం నిజమైతే తన సవాల్ స్వీకరించాలని కోరారు. వైజాగ్ లో ప్రమాణస్వీకారం ఏర్పాట్లపై వైసీపీ



నేతలు చేస్తున్న ప్రచారం అంతా అబద్ధమని ఆయన తెలిపారు. అలా ప్రచారం చేస్తున్న వారికి ఆయన విసిరిన సవాల్ ఇప్పుడు చర్చనీయాంశమైంది.

వైజాగ్ లో జూన్ 9న జగన్మోహన్ రెడ్డి ప్రమాణస్వీకారం చేస్తే తిరుపతి నుంచి వైజాగ్ వరకూ సొంత డబ్బులతో పోస్టర్లు అంటిస్తాననివైసీపీ నేతలకు జనసేన నేత కిరణ్ రాయల్ సవాల్ విసిరారు. ట్రైన్లు బుక్కయిపోయాయి, లాడ్జిలు ఫుల్ అయిపోయాయి, సముద్రం ఫుల్ అయిపోయిందంటున్నారని వైసీపీ నేతల్ని ఎద్దేవా చేశారు.

ఓవైపు రోమ్ తగలబడుతుంటే చక్రవర్తి ఫిడేల్ వాయించినట్లు, ఇక్కడ తాడేపల్లి ప్యాలెస్ తగలబడుతుంటే సజ్జల భజన చేస్తున్నారన్నారు.

వందకు వందశాతం భారీ మెజార్టీతో, తుఫానుతో తాము గెలుస్తున్నామని, 140కి పైగా సీట్లు సాధించబోతున్నామని కిరణ్ రాయల్ తెలిపారు. పవన్ కోరుకున్నట్లుగా తాము గెలుస్తున్నామన్నారు. అక్కడ మోడీ, ఇక్కడ కూటమి సీఎం ప్రమాణస్వీకారం చేయడం ఖాయమన్నారు. తన సవాల్‌ను స్వీకరిస్తారా అని వైసీపీని అడిగారు. జగన్ ప్రమాణస్వీకారం చేస్తే మాత్రం తాను రాజకీయాలు వదిలేసి ఆయన పోస్టర్లు అంటిస్తానన్నారు.

# ప్రధాని మోదీకి ప్రజాదరణ మరింత పెరిగింది- కేంద్రమంత్రి అనురాగ్ ఠాకూర్



దేశం కోసం ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ఎంతో చేస్తున్నారని మూడోసారి అధికారంలోకి రావడం ఖాయమంటూ కేంద్ర క్రీడలు, యువజన వ్యవహారాలు, సమాచార ప్రసార శాఖ మంత్రి అనురాగ్ ఠాకూర్ ధీమా వ్యక్తంచేశారు. కాంగ్రెస్ ప్రజలకు ఏమీ చేయలేదని నవ్వుల పాలు కావడం ఖాయమన్నారు. హిమాచల్ ప్రదేశ్‌లోని హమీర్‌పూర్‌కు చెందిన బీజేపీ ఎంపీ అనురాగ్ ఠాకూర్ బుధవారం పలు అంశాలపై తన అభిప్రాయాలను పంచుకున్నారు. వార్తా సంస్థ ఏఎస్ఐకు ఇచ్చిన ఇంటర్వ్యూలో పలు విషయాల గురించి మాట్లాడారు. కాంగ్రెస్ ప్రభుత్వం హిమాచల్ ప్రదేశ్ ప్రజలకు ఏమీ చేయలేదని, అందరినీ దోచుకున్నదని ఆయన విమర్శించారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం పాలన హాస్యాస్పదంగా మారిందన్నారు.

నరేంద్ర మోడీ 2.0 మంత్రివర్గంలో క్రీడలు, యువజన వ్యవహారాల మంత్రి, సమాచార మరియు ప్రసార శాఖ మంత్రిగా పనిచేస్తున్న ఠాకూర్ NDA హయాంలో హిమాచల్ ప్రదేశ్‌లో జరిగిన అభివృద్ధి గురించి మాట్లాడారు. ప్రస్తుత హిమాచల్ ప్రదేశ్ ముఖ్యమంత్రి సుఖ్వీందర్ సింగ్ సుఖు ప్రభుత్వంపై అనురాగ్ ఠాకూర్ పలు విమర్శలు చేశారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ఇచ్చిన హామీలను నెరవేర్చడంలో విఫలమైందని, హిమాచల్ ప్రదేశ్‌లో ఇటీవలి వరద పరిస్థితిని రాజకీయం చేశారని ఆయన ఆరోపించారు.

**ప్రధాని మోదీ పాపులారిటీ గురించి అనురాగ్ ఠాకూర్ ఏమన్నారంటే**

ప్రధానమంత్రి నరేంద్ర మోడీకి ముఖ్యంగా మహిళా ఓటర్లలో ప్రజాదరణ రోజురోజుకు పెరుగుతోందన్నారు. మోదీ ప్రభుత్వం మరుగుదొడ్లు, ఉచిత ధాన్యాలు, గ్యాస్ సిలిండర్లు అందించడంతో మహిళలకు ఎంతో మేలు జరుగుతుందని, దీంతో మహిళలు ప్రధాని మోదీపై పూర్తి విశ్వాసం ఉంచారని అన్నారు. మహిళల కోసం ప్రధాని మోదీ ఈ సౌకర్యాలను అందించారని గుర్తుచేశారు. దేశంలోని యువతకు అవకాశాలను అందించడానికి ఉద్దేశించిన అగ్నిపథ్ పథకం ప్రయోజనాల గురించి మాట్లాడిన కేంద్రమంత్రి రాబోయే 2024 లోక్‌సభ ఎన్నికలపై ఈ పథకం సానుకూల ప్రభావం చూపుతుందని తాను నమ్ముతున్నానని పేర్కొన్నారు.

ఠాకూర్ గతంలో ఆర్థిక, కార్పొరేట్ వ్యవహారాల సహాయ మంత్రిగా పనిచేశారు. మే 2015 నుండి ఫిబ్రవరి 2017 వరకు బోర్డ్ ఆఫ్ కంట్రోల్ ఫర్ క్రికెట్ ఇన్ ఇండియా అధ్యక్షుడిగా కూడా ఉన్నారు. అతని తండ్రి ప్రేమ్ కుమార్ ధుమాల్ హిమాచల్ ప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి.






VISAKHA SAMACHARAM Telugu Daily. Edited, Printed, Published & Owned by : T.Sirisha , Printed at Suryodaya Publications, VisakhaSamacharam Press Door No. 9-3-16, Pitapuram Colony, Visakhapatnam-3. Editorial Office : 9393949345, 9346363839
Hyderabad : Cell : 9030841841, Kakinada : Cell: 9949413661, Parawada : Cell: 77804 33919, Srikakulam : Cell: 70321 98574, Araku : Cell: 94401 84106,
Office : 99487 49799. Arilova : 73825 85777 Maddilapalem : 99084 24231, Yelamanchili : 9441356676